ప్రజాశక్తి
మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు


తిరుపతి

చిత్తూరు

చెబితే చాలదయ్యా..

సెబ్ శాఖ ఇసుక బాగోతం

- ఆయనకు సహకరిస్తే ఓ రేటు.. సహకరించకపోతే మరో రేటు..
- ఇసుక రవాణాలో సెబ్ శాఖ తీరిది..
- నెలకు రూ.10 లక్షలు మామూళ్లు
- అంతా బిల్లుల్లోనే..
- తమకేమీ తెలీదన్నట్లు బడాయి

ప్రజాశక్తి -తొట్టంబేడు

ఆ అధికారి రూటే సపరేటే... ఆయన చెప్పిందే వినాలి.. చెప్పిందే చేయాలి, ఆయన మాటే శాసనం అంటూ ఆ స్టేషన్‌ని శాసిస్తాడు. ఆయన ఒక డిక్టేటర్... ప్రతి ట్రాక్టర్ ఓనరు ఆయన్ను వచ్చి కలవాలి.. లేదంటే వాళ్ళ కథ కంచికే.. ఆయన పిలిచినప్పుడు స్టేషన్‌కు రావాలి.. కేసులు పెడితే పెట్టించుకోవాలి.. లేదంటే వాళ్ల టాక్టర్లు సీజ్ చేస్తారు. ఆయన కనుసన్నల్లో నుంచి ఒక్క ట్రాక్టర్ కూడా తప్పించుకునే ప్రసక్తే లేదు. సిబ్బంది కూడా ఆయన వెన్నుండి ఇసుకాసురులను పట్టుకుంటారు. ఇసుకాసురులపై కన్నెర్రచేసి వారిని ఆయన గుప్పెట్లోకి తెచ్చుకున్నాడు. ఆయన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో విధులు చేపట్టినప్పటి నుంచి ఆయన వాళ్లకు రేటు నిర్ణయించాడు. ప్రతినెలా ఆయన నిర్ణయించిన రేటు ఆయన జేబులోకి వెళ్లాల్సిందే... లేదంటే వారి రక్తం తాగి వాళ్ళని పీల్చి పిప్పి చేస్తాడు. ఆయనకు భయపడి ప్రతి ఒక్కరు ఆయనకు సలాం కొడుతూ, అడిగింది ఇచ్చి వెళ్ళిపోతుంటారు.. ఇది శ్రీకాళహస్తి సెబ్ అధికారుల తీరు...

వివరాల్లోకెళితే....

ఎక్సైజ్ అధికారులు నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, తొట్టంబేడు మండలంతో కలిపి మూడు ఇసుక రీచ్‌లు ఉండేవి. గత ప్రభుత్వమే స్వయంగా మైనింగ్ సంస్థ ఏపీ ఎండీసీ ద్వారా ఇసుక తవ్వకాలు జరిపేవి. దీని ద్వారా గత ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వానికి కోట్లల్లో ఆదాయం వచ్చింది. గత ఏడాది మళ్లీ ఏపీ ఎండిసి ద్వారా నడుపుతున్న రీచ్‌లను పక్కనపెట్టి రాష్ట్రమంతా పారదర్శకంగా టెండర్లకు పిలిచి దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు ఉన్న జేపీ వెంచర్స్ లిమిటెడ్ వారికి ఇసుక తవ్వకం నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. నియోజకవర్గంలోని ఓ బడా నాయకుడుకి భయపడి రీచ్‌లు ప్రారంభించలేదు. అయితే జిల్లాలోని ఓ పెద్దాయన మనుషులు నియోజకవర్గంలోని ఓ బడా నాయకుడి మనుషులు రీచ్‌లను గుప్పిట్లోకి తీసుకుని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ వారే జేబులు నింపుకునేవారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ సందర్భంగా ఈ తరహా వ్యవహారాన్ని ఎక్సైజ్ సిబ్బంది చేతుల్లోకి తీసుకున్నారు. శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం రీచ్‌లో సుమారు 40ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.3000లు చొప్పున బిల్లు వేసి, రీచ్ వారే ట్రాక్టర్లకు ఇసుకను లోడ్ చేసి పంపించాలి. అయితే దీనికి భిన్నంగా ఇక్కడ జరుగుతూ ఉంది నకిలీ

2లో

పదిలో 'పది'లం..!

- ఈసారీ బాలికలదే పైచేయి
- తిరుపతి జిల్లాకు 10వ స్థానం
- 90.71 శాతం ఉత్తీర్ణత
- 204 పాఠశాలల్లో 100 శాతం పాస్
- చిత్తూరు జిల్లాకు 6వ స్థానం
- 91.28 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- తిరుపతి, చిత్తూరు అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో తిరుపతి జిల్లా 10వ స్థానంలో నిలిచింది. 90.71 శాతం ఉత్తీర్ణతను సాధించింది. 204 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించి, ప్రభుత్వ బడుల సామర్థ్యాన్ని చాటుకుంది. ఈ ఏడాది మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు రెగ్యులర్ బాలురు 13,997, బాలికలు 12,628మంది మొత్తం 26,625 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో బాలురు 12,538 మంది (89.58 శాతం), బాలికలు 11613 (91.96 శాతం) మంది, మొత్తం 24,151 మంది (90.71శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఎర్రావారిపాళెం మండలంలో జిల్లాలోనే అత్యధికంగా 98.08 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ పేర్కొన్నారు. అలాగే అత్యల్పంగా తడ మండంలో 69.94 శాతం ఫలితాలను సాధించినట్లు తెలిపారు. జిల్లాలోని తిరుపతి డివిజన్‌లో 110, గూడూరులో 41, పుత్తూరులో 53 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. గతేడాది రాష్ట్రస్థాయిలో తిరుపతి జిల్లా 6వ స్థానంలో నిలిచినప్పటికీ ఈసారి 2 శాతం తేడాతో 10 స్థానంలోకి దిగజారిందని, రాబోయే విద్యాసంవత్సరంలో అడ్డంకులన్నింటినీ అధిగమించి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అవసరమైన చర్యల్ని చేపట్టనున్నట్లు డీఈవో శేఖర్ పేర్కొన్నారు. రీవ్యాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 23వ తేదీన బోర్డు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఒక్కో సబ్జెక్టుకు రూ.500ల చొప్పున చెల్లించిన నమోదు చేసుకోవాలన్నారు. అలాగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుంచి, జూన్ నెల 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

పది ఫలితాల్లో జిల్లాకు ఆరో స్థానం
బాలికలదే పై చేయి..

చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చిత్తూరు జిల్లా 91.28 శాతం ఉత్తీర్ణత సాధించి ఆరో స్థానానికి పరిమితమైంది. జిల్లావ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు 20,939 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాయారు. 19,113 ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 9,596, బాలికలు 9,517 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతాశాతం పరంగా చూస్తే బాలురు 88.91, బాలికలు 93.8 సాధించారు. పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను ఆరో స్థానంలో నిలిపి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కషి చేసిన ఉపాధ్యాయ బందానికి జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు అభినందనలు తెలిపారు.

వైభవంగా శ్రీవారికి స్నపన తిరుమంజనం

23న పౌర్ణమి గరుడసేవ రద్దు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలలో భాగంగా రెండవ రోజైన సోమవారం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి వారికి స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఆతరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

23న పౌర్ణమి గరుడసేవ రద్దు

శ్రీవారి ఆలయంలో ఈనెల 23వ తేదీన పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విధితమే. శ్రీవారి వార్షిక వసంతోత్సవాలు జరుగుతున్న కారణంగా పౌర్ణమి గరుడసేవ రద్దు అయ్యింది.

ఓటిఎస్ దగా..!

- వన్ టైం సెటిల్మెంట్ అంటూ వసూళ్లు
- భూహక్కుల కోసం వేలాది మంది నిరీక్షణ
- రెవెన్యూ డివిజన్‌లోనే రూ.50 కోట్ల వసూళ్లు!
- మంగళంలోనే రూ.7 కోట్ల కు పైగా దగా

ప్రజాశక్తి- తిరుపతి

ఓటిఎస్... వన్‌టైం సెటిల్మెంట్... ఏళ్ల తరబడి అపరిష్కతంగా ఉన్న మీ ఇళ్లకు శాశ్వత హక్కులు కల్పిస్తామంటూ.. బుకాయించి కొట్లది రూపాయలు వసూళ్లు చేసుకున్న అధికారులు, వైసీపీ నాయకులు ప్రస్తుతం నోరు మెదపడం లేదు.

ఐదేళ్ల పదవీ కాలాన్ని అనుభవించిన పెద్దలు.. పేదల గహాలకు సంబంధించి ఒక్క పైసా రుణమివ్వక పోగా వారికి మాయమాటలు చెప్పి, వినక పోతే బెదిరింపులకు పాల్పడి వారి వద్ద నుంచి ఓటీఎస్ పథకం పేరుతో కోట్లాది రూపాయలు దండుకుని ప్రస్తుతం చేతులెత్తేశారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా ఈ పథకం ప్రవేశ పెట్టిందని విపక్షాలు గగ్గోలు పెట్టినా పట్టించుకోని అధికార యంత్రాంగం నేడు నోరు మెదపకపోవడం గమనార్హం.

ఓటీఎస్ పేరిట వంచన...

1983 నుంచి 2019 వరకు రుణాలు తీసుకుని నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి ఎంత మేర రుణం ఉన్నా ప్రభుత్వం నిర్దేశించిన సొమ్ము కడితే పూర్తిగా మాఫీ చేసేలా ఓటీఎస్ (వన్‌టైం సెటిల్మెంట్) పేరుతో పథకాన్ని వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిలో భాగంగా గ్రామాల్లో రూ.10వేలు, పురపాలికల్లో రూ.15వేలు, కార్పొరేషన్ పరిధిలో రూ.20వేల చొప్పున సొమ్ములు చెల్లిస్తే శాశ్వత రిజిస్ట్రేషన్ చేయిస్తామని నమ్మబలికారు. గ్రామాలు, పట్టణాలలో పంచాయతీ పాలకులు బలవంతంగా ప్రజల మెడలో మంచి మరీ పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడ్డారు. ఒక తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోనే దాదాపు రూ.50కోట్లకు పైగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. అనుకున్న లక్ష్యం మేరకు ఖజానా నిండటంతో ఇప్పుడేమో చేతులెత్తేయడం శోచనీయం. ప్రధానంగా తిరుపతి రూరల్, మంగళం, చంద్రగిరి, కరకంబాడీ, రేణిగుంట, కాళహస్తిలోనే పెద్దఎత్తున పేదలు ఓటీఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. మంగళం ప్రాంతంలో పదివేల కుటుంబాలు ఉండగా వారిలో 3500 మందికిపైగా వన్ టైం సెటిల్మెంట్ స్కీమ్ టు ఆయా పంచాయతీల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఒక మంగళం ప్రాంతంలోనే ఏడుకోట్లకు పైగా వసులులైనట్లు సమాచారం.

ఒక్క రుణం కూడా ఇవ్వలేదు...

2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు సొంత స్థలాల్లో ఇళ నిర్మించుకుందామనుకున్న వారికి ఒక్క రుణం కూడా ఇవ్వలేదు. గ్రామాల్లో జగనన్న లేఔట్లలో ఇళ్లు కాదు ఊళ్లను ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెప్పి లబ్ధిదారులను ఎంపిక చేసింది. అయితే నేటికీ వారికి స్థలాలు చూపించిన పరిస్థితి లేదు. ఒకవేళ ఇచ్చినా నివాస యోగ్యంగా లేకపోవడం, ఇవి గ్రామాలకు శివారు ప్రాంతాల్లో ఉండటం, ప్రభుత్వం ఇచ్చిన లేఅవుట్లలో ఏవిధమైన మౌలిక వసతులు లేకపోవడంతో అనేక మంది ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాక పోవడం గమనార్హం.

(మొదటి పేజీ తరువాయి)

చెబితే చాలదయ్యా..

సెబ్ శాఖ ఇసుక బాగోతం

బిల్లులు తీసుకువచ్చి తమకు పర్మిషన్ ఉంది అంటూ, రెండు ట్రాక్టర్లకు కలిసి ఒకే బిల్లు వేసి రూ.3000లు గవర్నమెంట్‌కి కడుతున్నామని చెబుతూ, మరో రూ.3000లు వాళ్ళ జేబులో వేసుకుంటూ వెళుతున్నారట.. ప్రతి ట్రిప్పుకు బిల్లు వేయాల్సింది. ఒకే ట్రాక్టర్‌కు ఉదయం ఒక్కసారి బిల్లు వేస్తే రోజంతా ఎన్ని ట్రిప్పులైనా తోలుకోవచ్చని వాళ్లకి పర్మిషన్ ఇచ్చారు. రాత్రిపూట పోలీసులు కూడా పట్టుకోరు. ఆ బిల్లు చూపిస్తే ఎవరైనా వదిలేయాల్సిందేనట.. అధికారికంగా ఒక్క రోజుకు రెండు ట్రాక్టర్లకి ఒక బిల్లు వేసి రూ.6వేలు రీచ్ వారికి, మరో రూ.6లు వాళ్లకి సహకరిస్తున్న అధికారులు సంపాదిస్తున్నారు.

అంతే కాదండోయ్.. రోజంతా తోలుకోవడానికి ఈ సెబ్ అధికారులకు నెలకు పదివేలు ఇవ్వాలి.. అయితే ఒక్క రామాపురంలోనే సుమారు నాలుగు నుంచి నాలుగున్నర లక్షలు లంచం వస్తుందని సమాచారం. అయితే ఇక్కడ రీచ్ అధికారులు ఇసుక పొయ్యరు ఇసుకాసురులు రాత్రులలో జెసిబితో ఇసుక పోగులు కొట్టి పొద్దున్నే ఒక బిల్లు వేసుకొని కూలీలతో ఎంచక్కా ఇసుక తరలిస్తారు. అదేవిధంగా తొట్టంబేడు మండలంలోని విరిపాక్షపురం, కనపర్తి గ్రామాలలో సుమారు 50 ట్రాక్టర్లు తిరుగుతూ ఉంటాయి. వాళ్లు కూడా రెండు ట్రాక్టర్లకు ఒక బిల్లు వేసుకొని ఎక్సైజ్ అధికారులకు 10,000 చొప్పున మామూలు ఇస్తూ అడ్డు అదుపు లేకుండా ఇసుకను దోచేస్తున్నారు.

రీచ్ వారు ఒక రోజుకి లక్ష 30వేలు దోచేస్తున్నారు. సెబ్ అధికారులకు రూ.5,00,000లు నెలనెల మామూలు చేరిపోతున్నాయి. రెండు రీచ్‌లలో కలిసి పది లక్షలపై మాటే ఒక నెలకి ఆ స్టేషన్‌కు మామూలు వస్తున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. అంతే కాదండోయ్ ఆ అధికారికి నెలకు మూడు కేసులు కావాలట... ఉన్నతాధికారులు వస్తుంటారు.. మాపై నిఘా పెడుతుంటారు... అందుకు ప్రతినెలా మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తామని ఇసుకాసురులతో ముందుగానే ఒప్పందం కుదిరించుకున్నారు. ముందుండి అధికారులకు కలెక్షన్లు చేయిస్తున్న ఇసుకాసురులు నెలకు మూడు కేసులు పట్టించాలి లేదంటే, వాళ్ల ట్రాక్టర్లు అయినా స్టేషన్ దగ్గర పెట్టాలట... ఇలా అధికారి డిక్టేటర్ లా ఆ స్టేషన్‌ను శాసిస్తున్నాడు. ఆ ఇసుక తరలించేటప్పుడు ఆయా గ్రామాల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లో కూడా నెల నెల 5000 చొప్పున మామూలు ఇచ్చి ఇసుకాసురులు ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ ఇసుకను తవ్వేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు నిమ్మకునీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ఈ ఎక్సైజ్ అధికారులపై నిఘా వేయట్లేదని పలువురు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత జిల్లాస్థాయి అధికారులు స్పందించి వీరిపై నిఘా వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మహిళా వర్సిటీ విసి థాయిలాండ్ పర్యటన

ప్రజాశక్తి - క్యాంపస్:

యుఎన్ ఏషిఎన్ పసిఫిక్ ట్రెయినింగ్ సెంటర్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ డిజిటల్ టెక్నాలజీ ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలు వారి బిజినెస్‌కు ప్రయత్నించవలసిన, అవలంబించవలసిన ట్రెయినింగ్ మాడ్యూల్స్‌ని రూపొందించారు. ఆ నూతన మా డ్యుయల్‌ని థాయిలాండ్ లోని బ్యాంకాక్‌లో ప్రారంభం చేసి వాటిని తిరిగి ప్రపంచమంతట వివిధ దేశాల్లో అమలు చేయటానికి ట్రెయినింగ్ ఇస్తున్నారు. ఈ లాంచింగ్ కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డి.భారతిని ఆహ్వానించారు. ఈ మానువల్స్ ని తిరిగి మహిళ యూనివర్సిటీ వారు ట్రాన్స్లేట్ చేసి తిరిగి దాని రూపకల్పన చేసి, ఆగస్టులో ప్రారంభిస్తున్నట్లు విసి ఆచార్య డి.భారతి వెల్లడించారు. ఆచార్య లాంచ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఔత్సాహిక వ్యాపారవేత్తలకు డిజిటల్ టూల్స్ ద్వారా వాళ్ల వ్యాపార అవకాశాన్ని దేశవిదేశాలకు అభివృద్ధి చేసుకోవడానికి కావలసిన ట్రెయినింగ్‌ను మహిళా యూనివర్సిటీలో ఇవ్వనున్నారు. ఇండోనేషియాలోని ఉదయాన యూనివర్సిటీతో అకాడమిక్ కొలాబరేషన్ కోసం అక్కడి యాజమాన్యంతో సంప్రదింపులు జరపబోతున్నారు. ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఈ కొలాబరేషన్స్‌లో విసితో పాటు పాల్గొననున్నారు.

బత్తలవల్లంలో 'బాంబు'ల మోత..!

- ఉలిక్కిపడుతున్న పల్లె జనం
- ఎన్నికల వేళ కావడంతో హైరానా..?
- పాఠశాల ఆవరణలోనే పేలుళ్లు
- ఫిర్యాదు చేస్తామంటున్న పంచాయతీ సెక్రెటరీ

ప్రజాశక్తి- సత్యవేడు

సార్వత్రికల ఎన్నికల సంగ్రామం సాగుతున్న వేళ ప్రశాంతతకు పేరుగాంచిన వరదయ్యపాలెం మండలంలోని బత్తలవల్లం పల్లెలో నాటు బాంబుల పేలుళ్లు తీవ్ర కలకలం రేపుతున్నాయి.. పేలుళ్ల దాటికి ప్రాణాలు వదులుతున్న శునకాల దశ్యాలు చూపర్లను కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. గ్రామస్తుల కథనం మేరకు...

గ్రామం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో గుర్తు తెలియని వ్యక్తులు నాటు బాంబులు తయారుచేసి పాఠశాల ఆవరణంలోని చెట్లల్లో ఉంచుతున్నారు.. అటుగా ఆహారం కోసం వెళ్లిన వీధికుక్కలు వాటిని నోట కరుచుకొని ఇళ్ల వద్దకు వచ్చి కదిలించడంతో తల రెండు ముక్కలై చనిపోతున్నాయి.. ఈదశ్యాలను చూస్తుంటే హృదయమొత్తం ద్రవింప చేస్తుందని గ్రామస్తులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న కల్కి ట్రస్ట్ మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద కళ్ల కూడా తెరవని 10చిన్న కుక్కపిల్లలు, రెండు తల్లి కుక్కలు బాంబుల దాటికి ముక్కలై ప్రాణాలు విడవడంతో కుక్కపిల్లలు ఆకలితో అలమటిస్తు అరుస్తున్న దశ్యాలు అటుగా వెళుతున్న వారిని కన్నీళ్లు పెట్టిస్తున్నాయి, కన్నులు కూడా తెరవకుండా, ఆహారం సైతం తినడం తెలియకుండా అలమటిస్తున్నా ఈదశ్యాలు వర్ణనాతీతంగా ఉంది. ఒకవేళ కుక్కలే కాకుండా పాఠశాలలో పిల్లలు ఉండి, ఆ పిల్లలు ఆ బాంబుల్ని ముట్టుకుని ఉంటే ఊహించని ప్రమాదమే జరిగేదని గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీ పద్మనాభాన్ని వివరణ కోరగా ఈ బాంబు పేలుళ్ల ఘటన తన దష్టికి వచ్చిందని దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి బాంబులు తయారు చేసిన వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులుకోరుతున్నారు.

డిఆర్‌డిఓ విభాగం నుంచి

మహిళా వర్సిటీకి నిధులు మంజూరు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి భారత రక్షణ మంత్రిత్వ శాఖ విభాగానికి చెందిన డిఆర్‌డిఓ విభాగం నుంచి రూ.40.20లక్షల విలువైన పరిశోధన మంజూరు చేయడం జరిగిందని ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఆచార్య పి.ఉమామహేశ్వరి దేవి డాక్టర్ వి.కళారాణి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ప్రతిష్టాత్మక జాతీయసంస్థ, రక్షణ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం నుంచి రూ.40.22లక్షల విలువైన పరిశోధన గ్రాంట్‌ను అందుకుందని అన్నారు. ఈ బహువిధ ప్రాజెక్ట్ ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరి దేవి, డాక్టర్ వి.కళారాణిలకు మంజూరు చేయబడింది. ఈసందర్భంగా ఆచార్య ఎన్.రజిని ఆచార్య ఆర్.ఉష మాట్లాడుతూ ఆహార సంరక్షణను ప్రోత్సహించడానికి నోవల్ నేచురల్ యాంటీమైక్రోబియాల్స్‌ను అభివృద్ధి చేయడానికి వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి రీసెర్చ్ గ్రాంట్ తీసుకురావడంలో కషి చేసినందుకు అధ్యాపక బందాన్ని అభినందించారు.

4వ రోజూ కొనసాగిన నామినేషన్లు

చిత్తూరు జిల్లా జిల్లాలో 4వ రోజు 44 నామినేషన్ లు దాఖలు

సార్వత్రిక ఎన్నికలు - 2024కు సంబంధించి జిల్లాలో 4వ రోజు సోమవారం 44 నామినేషన్ల దాఖలు అయిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల వారీగా 4వ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు.

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం

1. దుగ్గిరాల నాగేశ్వర రావు -జనసేన పార్టీ
2. పి. జానకి రామరావు - నేషనల్ మహా సభ పార్టీ
3. ఎన్. రెడ్డెప్ప - వైఎస్ఆర్‌సిపి
4. ఎన్. రెడ్డెమ్మ - వైఎస్ఆర్‌సిపి
5. జి.చిట్టిబాబు -ఇండియన్ నేషనల్ కాంగ్రెస్

పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం

1. జి. మురళి మోహన్ -ఇండియన్ నేషనల్ కాంగ్రెస్
2. చల్లా రామచంద్రా రెడ్డి - తెలుగుదేశం పార్టీ
3. చల్లా సుప్రియ - తెలుగుదేశం పార్టీ
4. చల్లా పూజారెడ్డి - తెలుగు దేశం పార్టీ
5. షేక్ జమీర్- సోషల్ డెమొక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా

నగరి

1. పిడి.నారాయణ స్వామి - స్వతంత్ర్య అభ్యర్థి

గంగాధర నెల్లూరు

1. వి.రామరాజు- అఖిల భారతీయ జనసంఘ్
2. పి. భాస్కర్- బహుజన సమాజ్ పార్టీ
3. కే. రాము - స్వతంత్ర్య అభ్యర్థి
4. పి. రవి కుమార్ -తెలుగుదేశం పార్టీ

చిత్తూరు

1. కె. ప్రభాకర్ రెడ్డి -స్వతంత్ర్య అభ్యర్థి
2. ప్రతిమ కంచర్ల- తెలుగుదేశం పార్టీ
3. ఎంవి.ఇందుమతి - వైఎస్ఆర్‌సిపి, స్వతంత్ర అభ్యర్థి
4. జి. టికారాం - ఇండియన్ నేషనల్ కాంగ్రెస్

పూతలపట్టు

1. కే. నాగేశ్వర -బిఎస్‌పి
2. కట్టమంచి విశ్వనాథ సాయిమోహన్ - అఖిల భారతీయ జన సంఘ్
3. కే.మురళి మోహన్ కలికిరి - తెలుగుదేశంపార్టీ
4. ఎం.సునీల్ కుమార్ - వైఎస్ఆర్‌సిపి
5. ఎం.బాబు - ఇండియన్ నేషనల్ కాంగ్రెస్
6. ఆర్. రాజా -స్వతంత్ర అభ్యర్థి

పలమనేరు

1. ఎస్. అరుణ్ కుమార్ - స్వతంత్ర అభ్యర్థి
2. వి. పవిత్ర కావలి - స్వతంత్ర అభ్యర్థి
3. ఎన్. వెంకటే గౌడ - వైఎస్ఆర్‌సిపి
4. ఎన్.అమరనాథ రెడ్డి - తెలుగుదేశంపార్టీ
5. ఎన్.రేణుక రెడ్డి -తెలుగుదేశం పార్టీ
6. కే. బాషా - స్వతంత్ర అభ్యర్థి

కుప్పం

1. కెఆర్‌జే. భరత్ - వైఎస్ఆర్‌సిపి
2. అక్బర్ -భారతీయ ప్రజాగల కళ్యాణ పక్ష
3. పి. రామచంద్రప్ప - స్వతంత్ర అభ్యర్థి
4. ఎ.గోవింద రాజులు -ఇండియన్ నేషనల్ కాంగ్రెస్
5. ఎన్. చంద్రబాబు నాయుడు - తెలుగుదేశం పార్టీ
6. బి. మురళీధర్ - వైఎస్ఆర్‌సిపి

జిల్లా కేంద్రంలోని చిత్తూరు పార్లమెంటుతో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్లో అన్ని సదుపాయాలను సంబంధిత ఎన్నికల అధికారులు కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.

తిరుపతి జిల్లాలో నాల్గవ రోజు 46 నామినేషన్ల దాఖలు

సార్వత్రిక ఎన్నికలు - 2024కు సంబంధించి జిల్లాలో నాల్గవ రోజు 46 నామినేషన్లు అందాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం

1. అక్కిలిగుంట మధు (జై హిందూస్తాన్ పార్టీ)
2. మద్దిల గురుమూర్తి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)
3. సి.నవ్య కిరణ్ (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)
4. ఎం. ఉమాదేవి (జనతా కాంగ్రెస్ పార్టీ)
5. వరప్రసాద్ రావు వెలగపల్లి (భారతీయ జనతా పార్టీ)

గూడూరు

1. చిల్లకూరు వేమయ్య (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్)
2. పాశం జెశ్వంత్ కుమార్ (తెలుగు దేశం పార్టీ)
3. గోను సంధ్య రాణి (తెలుగు దేశం పార్టీ)
4. పాశం సురేష్ కుమార్ (తెలుగు దేశం పార్టీ)
5. పాశం సునిల్ కుమార్ (తెలుగు దేశం పార్టీ)
6. కమతం కామాక్షి (ఇండిపెండెంట్)
7. దుర్గాటి పోలమ్మ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా)

సూళ్ళూరుపేట

1. కందాటి రజనీ కాంత్ (బరేషన్ కాంగ్రెస్ పార్టీ)
2. కిలివేటి సంజీవయ్య (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)
3. సుభాషిణి కిలివేటి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ)
4. తొప్పాని రమణయ్య (బహుజన్ సమాజ్ పార్టీ)
5. నిడిగుంట అరుణ (ఇండిపెండెంట్)

వెంకటగిరి

1. పంటా శ్రీనివాసులు రెడ్డి (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ)

చంద్రగిరి

1. పత్తి పుత్తూరు సుబ్రమణ్యం రెడ్డి (నవ భారత నిర్మాణ సేవా పార్టీ)
2. కె. గణసుధ (తెలుగు దేశం పార్టీ)
3. ఎల్.ప్రసాద్ (జాతీయ చేతి వత్తుల ఐక్య వేదిక పార్టీ)
4. కె.రాము (ఇండిపెండెంట్)
5. తురక అమరనాథ్ (జై భారత నేషనల్ పార్టీ)
6. కె.శ్రీనివాసులు (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ)
7. కె. సాయి చంద్రిక (ఇండిపెండెంట్)
8. ఎం.ఉమాదేవి (జనతా కాంగ్రెస్ పార్టీ)
9. వెంకట మని ప్రసాద్ పులివర్తి (తెలుగు దేశం పార్టీ)
10. ఎం. నీలకంట (జై హిందుస్థాన్ పార్టీ)

తిరుపతి

1. జె.వేణుగోపాల్ రాజు (బహుజన్ సమాజ్ పార్టీ)
2. ఎం.నీలకంట (జై హిందుస్థాన్)
3. అక్కిపల్లి ముని కష్ణయ్య (ఇండిపెండెంట్)
4. నవీన్ బంగి (ఇండిపెండెంట్)

శ్రీకాళహస్తి

1. పి.నాగరాజు నాయుడు (ఇండిపెండెంట్)
2. క్రుంటపాకు సురేంద్ర బాబు (బహుజన్ సమాజ్ పార్టీ)
3. క్రుంటపాకు మునీశ్వర్ (బహుజన్ సమాజ్ పార్టీ)
4. అత్తిరాల పావని (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా)
5. రొమ్మల నిరంజన్ రెడ్డి (జై భారత్ నేషనల్ పార్టీ)
6. వి. రమేష్ (ఇండిపెండెంట్)

సత్యవేడు

1. కోనేటి ఆదిమూలం (తెలుగు దేశం పార్టీ)
2. వేంపల్ల కష్ణ రావు (ఇండిపెండెంట్)
3. బాల గురవం బాబు (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ)
4. సి.సుప్రియ (బహుజన్ సమాజ్ పార్టీ)

కూటమి నేతలకు ఓటమి భయం: అజయ్‌కుమార్

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌డీఏ కూటమి నాయకులు ఓటమి భయం పట్టుకొని తమ పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ వైసీపీ కార్యకర్తలపై దాడులకు ఉసుగోలుపుతున్నారని వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆరే.అజయ్ కుమార్ ఆరోపించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సమాజ అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలు శిక్షణ తరగతులు నిర్వహిస్తాయని, అధికార పార్టీని దూషించడానికి కూడా శిక్షణా తరగతులు నిర్వహిస్తారని ఇటీవల సుగుణమ్మ చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఆదివారం నగరపాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్ అధ్యక్షులు అనిల్ రెడ్డిని కూటమి అభ్యర్థికి సంబంధించిన కార్యకర్తలు గంజాయి సేవించి తలలు పగలగొట్టారన్నారు. రాజకీయంలో హుందాగా నడుచుకోవాల్సిన వారు ఇలా భౌతిక దాడులకు ఉసుగొలిపితే సహించమన్నారు. నారా లోకేష్ రెడ్‌బుక్‌లో పేర్లు రాసుకున్నట్లుగా ఎవరైతే వైసీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడతారో వారి పేర్లను కూడా బ్లాక్ బుక్‌లో రాసుకుంటామని స్పష్టం చేశారు. పసుపులేటి సురేష్, కార్తీక్ పాల్గొన్నారు.

అన్నీ వ్యక్తిగత విమర్శలేనా.. : నీలం బాలాజీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో జరిగిన అభివృద్ధిపై విమర్శలు చేయలేని కూటమి పార్టీల నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని వైసిపి అధికార ప్రతినిధి, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ ధ్వజమెత్తారు. సోమవారం ప్రెస్‌క్లబ్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేసిన వ్యక్తి సీఎం జగన్ అన్నారు. తిరుపతిలో బలిజ సామాజిక వర్గానికి అనేక కేటగిరీల్లో నామినేటెడ్ పోస్టులు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే భూమనకి దక్కుతుందన్నారు. కూటమి పార్టీలకు సంబంధించిన బలిజ నేతలు బలిజలకు భూమన మొండి చేయి చూపారని విమర్శించడం సమంజసం కాదన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాల్సిన అవసరం కూటమి పార్టీల నేతలకు ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎంపీగా తిరుపతి పార్లమెంటు నుండి ప్రాతినిధ్యం వహించిన వరప్రసాద్ ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమన పొత్తులను నమ్ముకోలేదని, తిరుపతిలో జరిగిన అభివృద్ధితో ప్రజల ముందుకు ఓటు అడగడానికి వెళుతున్నారన్నారు. కార్పొరేటర్ పొన్నాల చంద్ర, డిష్ చంద్ర, అనిల్ రాయల్, వెంకటేష్, కరాటే శీను, దినేష్ రాయల్ పాల్గొన్నారు.

ప్రజలకు ఏం కావాలో భూమనకు తెలుసు: శ్రీనివాసులు యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): ప్రజలకు ఏమి చేయాలి, ఏమి కావాలో తెలిసిన వ్యక్తి ఎమ్మెల్యే భూమన అని తిరుమల వైసీపీ కార్యదర్శి శ్రీనివాసులు యాదవ్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా తిరుమలలో స్థానికులు పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిన ఏకైక ఎమ్మెల్యే భూమన అన్నారు. తిరుమలకు వచ్చే యాత్రికులపైనే ఆధారపడ్డ తిరుమల వాసులకు కరోనా సమయంలో చేసిన మేలును ఎన్నటికీ మరిచిపోలేమన్నారు. ఇంకా ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో తిరుమల వైసీపీ అధ్యక్షులు చిన్నముని, శరత్ యాదవ్, చందు రాయల్, మాధవ, సుబ్బు పాల్గొన్నారు.

IN THE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE:: SRIKALAHASTI
I.A.NO. 454 /2023
O.S.NO.86/2023

V.Nirmala ...**Petitioner**
B.Dilli Babu @ B.Dilli (Died) by his Lrs ...**Respondents**

NOTICE TO THE RESPONDENTS NO: 2 AND 3

To
R2:B.Mokshaja, D/o. Late B.Dilli Babu @ B.Dilli
R3: B.Pavithra,W/o. Late B.Dilli Babu @ B.Dilli
Both are residing at D.No.19.04.84 Plat No.201, Meenakshi Towers, Air Bypas Road, Tirupati.

Where as the above named petitoner has filed the above petition against you. As per the directions of the Hon'ble Court the same is intimated to you by way of paper publication. The said petition is stand posted for your appearance on 06.05.2024. Hence you are be present either in person or through your counsel on that dateat about 10:30am before the said court and file your objections if ay or other wise the petition will be decided as exparte.

P.Dasaradharami Reddy,
P.Bhaskar
P.Ayyappa
Advocates, Srikalahasti.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జికోర్టులో
I.A.No.2/2023,
LAOP No: 2/2023

Between:
ఎస్.రమేష్ .... **పిటిషనర్**

మరియు

ది లాండ్ అక్విజేషన్ ఆఫీసర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA) (FAC) తెలుగు గంగా డిస్ట్రిబ్యూటరీ శ్రీకాళహస్తి.
మరియు 18వగైరా ... **రెస్పాండెంట్స్**

To
R 25: టి.మునిరత్నం S/o. మునిరాజరత్నం
R 26: టి.జయరామయ్య S/o. కె.వెంకటసుబ్బయ్య
R 27: జి.లక్ష్మమ్మ D/o. యస్.రామమ్మదేవి
R25 to R27 నివాసం వాగివేడు గ్రామం, శ్రీకాళహస్తి మండలం.

నోటీసు

ఇందుమూలంగా R25 to R27 అయిన మీకు తెలియజేయడం ఏమనగా పై కేసు నందు 19వ రెస్పాండెంట్‌గా చేరుటకు గాను యస్.రమేష్ అను అతను దాఖలు చేసిన I.A.No.2/2023 నందు 4వ రెస్పాండెంట్ అయిన టి.మునిరాజ రత్నంకు 13వ రెస్పాండెంట్ అయిన కె.వెంకట సుబ్బయ్యకు మరియు 18వ రెస్పాండెంట్ అయిన యస్.రామమ్మదేవికు నోటీసులు జారీ చేయమని కోర్టువారు ఉత్తర్వులు ఇవ్వగా సదరు 4,13 మరియు 18వ రెస్పాండెంట్స్ మరణించినందున వరుస క్రమంలో వారి వారసులుగా మీకు అనేక పర్యాయాలు కోర్టు ద్వారా నోటీసు పంపిననూ, నోటీసులు జారీ కానందున కోర్టు ఉత్తర్వు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మిమ్మల్ని 25,26,27 రెస్పాండెంట్లుగా చేర్చుటకు ఈ నోటీసు పంపడం జరిగింది. పై కేసు వాయిదా 7.05.2024న కలదు. కావున మీరు గానీ, లేదా మీ తరపున లాయరు గానీ 07.05.2024 న పై కోర్టు నందు ఉదయం 10:30 గంటలకు హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాకున్న మీ పరోక్షమున పై పిటిషను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
సి.వెంకటస్వామి
పిటిషనర్ తరపు న్యాయవాది
శ్రీకాళహస్తి

IN THE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE:: SRIKALAHASTI
I.A.NO. 457 /2023
O.S.NO.86/2023

V.Nirmala ...Petitioner
B.Dilli Babu @ B.Dilli (Died) by his Lrs ...**Respondents**

NOTICE TO THE RESPONDENTS NO: 2 AND 3

To
R2:B.Mokshaja, D/o. Late B.Dilli Babu @ B.Dilli
R3: B.Pavithra,W/o. Late B.Dilli Babu @ B.Dilli
Both are residing at D.No.19.04.84 Plat No.201, Meenakshi Towers, Air Bypas Road, Tirupati.

Where as the above named petitoner has filed the above petition against you. As per the directions of the Hon'ble Court the same is intimated to you by way of paper publication. The said petition is stand posted for your appearance on 06.05.2024. Hence you are be present either in person or through your counsel on that dateat about 10:30am before the said court and file your objections if ay or other wise the petition will be decided as exparte.

P.Dasaradharami Reddy,
P.Bhaskar
P.Ayyappa
Advocates, Srikalahasti.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 686 / 2020

M/s. State Bank of India, RASMEC Vedayapalem Branch, Nellore, rep.by its **Chief Manager** - Plaintiff

Vs

Pydipati Venkata Subbu Sahambhavi Vara Prasad

Notice

To,
Pydipati Venkata Subbu Sahambhavi Vara Prasad,
S/o **P.V. Jaya Prakash,** Flat No.301, SVS Enclave, Siv Jyothi Nagar, Tirupathi.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే30-04-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE:: SRIKALAHASTI
I.A.NO. 455 /2023
O.S.NO.86/2023

V.Nirmala ...**Petitioner**
B.Dilli Babu @ B.Dilli (Died) by his Lrs ...**Respondents**

NOTICE TO THE RESPONDENTS NO: 2 AND 3

To
R2:B.Mokshaja, D/o. Late B.Dilli Babu @ B.Dilli
R3: B.Pavithra,W/o. Late B.Dilli Babu @ B.Dilli
Both are residing at D.No.19.04.84 Plat No.201, Meenakshi Towers, Air Bypas Road, Tirupati.

Where as the above named petitoner has filed the above petition against you. As per the directions of the Hon'ble Court the same is intimated to you by way of paper publication. The said petition is stand posted for your appearance on 06.05.2024. Hence you are be present either in person or through your counsel on that dateat about 10:30am before the said court and file your objections if ay or other wise the petition will be decided as exparte.

P.Dasaradharami Reddy,
P.Bhaskar
P.Ayyappa
Advocates, Srikalahasti.

IN THE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE:: SRIKALAHASTI
I.A.NO. 456 /2023
O.S.NO.86/2023

V.Nirmala ...**Petitioner**
B.Dilli Babu @ B.Dilli (Died) by his Lrs ...**Respondents**

NOTICE TO THE RESPONDENTS NO: 2 AND 3

To
R2:B.Mokshaja, D/o. Late B.Dilli Babu @ B.Dilli
R3: B.Pavithra,W/o. Late B.Dilli Babu @ B.Dilli
Both are residing at D.No.19.04.84 Plat No.201, Meenakshi Towers, Air Bypas Road, Tirupati.

Where as the above named petitoner has filed the above petition against you. As per the directions of the Hon'ble Court the same is intimated to you by way of paper publication. The said petition is stand posted for your appearance on 06.05.2024. Hence you are be present either in person or through your counsel on that dateat about 10:30am before the said court and file your objections if ay or other wise the petition will be decided as exparte.

P.Dasaradharami Reddy,
P.Bhaskar
P.Ayyappa
Advocates, Srikalahasti.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL, JUDGE COURT :: PALAMANER
I.P.NO: 1/2024

BETWEEN:
V. Uday Kumar S/o V. Subramanyam, Hindu, aged about 31 years, residing at Door No.2-4-A, KVS Street, Palamaner Town Post and Mandal, Chittoor District, A.P. Pin: 517 408. Aadhaar No: 7810 4680 2064 , No E-Mail Address. ...**Petitioner**

AND:

1. G. Rajinikanth, S/o Krishna Murthy. Aged about 43 Years, Hindi, Residing at Gantavur. Palamaner, Chittoor District, A. P. Cell No. 9989770966, Email address not known.
2. M. N. Suresh, S/o Father Name not known, aged about 54 Years, Hindu, Residing at Gudiyatham Road, Palamaner, Chittoor District, A.P. Cell No. 7660099630, Email address not known.
3. V. K. Vasu. S/o Kasi Naidu, aged about 53 Years, Hindu, Residing at Kasal Street, Palamaner, Chittoor District, A.P. Cell No. 9440259580, Email address not known.
4. Salman, S/o Father Name not knowa, aged about 26 Years, Muslim, Working in Tomato Mandi, Tomato Market, Palamaner, Chittoor District, A.P. Cell No. 6300740776, Email address not known.
5. Ramana, S/o Kasi Naidu, aged about 51 Years, Hindu, Residing at, Kasai Street, Palamaner, Chittoor District, A. P. Cell No. 9490068386, Email address not known.
6. Javeed, S/o Father Name not known, Retired forest Officers Son, aged about 38 years. Muslim, Residing at Rangapuram, Palamaner, Chittoor District, A. P. Cell No.9666484766, Email address not known.
7. Tirumalesh, S/o Father Name not known, aged about 30 Years, Hindu, Working at Tomato Mandi, Tomato Market. Palamaner, Residing at Sarada School Back. Rangapuram, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
8. Lokesh, S/o Father Name not known, aged about 45 Years, Hindu, Working at Tomato Mandi, Tomato Market, Palamaner, Chittoor District, A.P. Cell No. 8897171031. Email address not known.
9. Dilip, S/o Father Name not known, aged about 32 Years, Hindu, Residing at Near Naveen Mechanic Shop, MBT Road, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
10. Dilip. S/o, Reddeppa, aged about 36 Years, Hindu, Residing at Gantavur, Palamaner. Chittoor District. A. P. Cell No. 8074186661, Email address not known.
11. Afroz, 5/o Karim, aged about 40 Years, Muslim, Running Tea Shop In Tomato Market, Palamaner, Chittoor District, A. P. Cell no and E-Mail address not known.
12. Fayaz Babu, S/o Father Name not known, aged about 40 Years, Muslim Running Onion Shop, Opp Tomato Market, MBT Road, Palamaner, Chittoor District, A.P. Cell no and email address not known.
13. Nagireddy, S/o Father Name not known, aged about 38 Years, Hindu, Running Vegetable Shop, Opp Tomato Market, MBT Road, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
14. Sadiq, S/o Father Name not known, aged about 37 Years, Muslim, Working In Tomato Mandi, Tomato Market, Palamaner, Chittoor District, A. P. Cell No. 8639883969, Email address not known.
15. Zandu, S/o Father Name not known, aged about 29 Years, Muslim, Working In Tomato Mandi, Tomato Market, Palamaner, Chittoor District, A. P. Cell No. 8247601606, Email address not known.
16. Zameel, S/o Father Name not known, aged about 40 Years, Muslim, Working at Tomato Mandi, Tomato Market, Palamaner, Chittoor District, A. P. Cell No. 9502269333, Email address not known.
17. Bhargav, S/o Father Name not known, aged about 29 Years, Hindu, residing at Pedha Cheruvu Katta, Palamaner, Chittoor District, A. P. Gell no and email address not known.
18. Kumar, 5/o Father Name not known, aged about 50 Years, Hindu, residing at Near Janatha Bazar, Lorry Business, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
19. Kamal Bal, S/o Pather Name not known, aged about 45 Years, Muslim, residing at Gobblla Koturu, Chicken Shop, Opp Masid. Near Rangababu Circle, Old Pet, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
20. Karim, S/o Father Name not known, aged about 50 Years, Muslim, residing at Near MPDO OMce, Two Wheeler Seat Cover Shop. Near Banana godown, MBT Road, Palamaner, Chittoor District, A. P. Cell no and emall address not known.
21. Nagaraju, S/o Father Name not Known. (Retired Army Person), aged about 45 Years, Hindu, residing at Kakathopu, Palamaner, Chittoor District, A., P. Cell no and email address not known.
22. Bramhaiah, S/o Father Name not known, aged about 35 Years, Hindu, Residing at Near Naveen Mechanic Shop, MBT Road, Palamaner, (Younger Sister Husband of Dilip) Chittoor District, A. P. Cell no and email address not known.

23: Nayum Basha, S/o Father Name not known, aged about 38 Years, Muslim, residing at Rangapuram, Palamaner, Chittoor District. A. P. Cell No. 9985703102, Email address not known.

24. Sadiq. S/o Father Name not known, aged about 39 Years, Muslim, residing at Coconut Mandi, Near Rangababu Circle. Old Pet, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
25. Seena, S/o Father Name not known, aged about 35 Years, Hindu, residing at Kappalli Village, Jaravari Palli Post, Palamaner Rural and Mandal, Chittoor District, A. P. Ceil no and email address not known.
26. Althaf, S/o Father Name not known, aged about 38 Years, Muslim, residing at Near P. J. C Kalyana Mandapam, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
27. Chinna, S/o Father Name not known, aged about 30 Years, Hindu, residing at Tiffin Shop, Opp. OLL School, Palamaner, Chittoor District, A.P. Cell No and email address not known.
28. Bhaskar, S/o Father Name not known, aged about 40 Years, Hindu, residing at Near Madhu College, Cool Drinks Shop, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
29. Bharath, S/o Thulasi, aged about 30 Years, Hindu, residing at Balaram Quarters Street, Old Pet, Palamarier, Chittoor District, A. P. Cell no and email address not known. 30. Nallasani Palli Chandra, S/o Father Name not known, aged about 35 Years, Hindu,““residing at Nallasani Palli Village, Gangavaram Mandal, Doing Finance Business, Upstairs, Opp. Rangamahal Theatre, Palamaner, Chittoor District, A.P. Cell no and email address not known.
31. Naveen, S/o Father Name not known, aged, about 25 Years, Hindu, Working at Kanakadurga Gold Loan, Bazar Street, Opp. Rama Murthy Sweet Stal, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
32. Uday, S/o Father Name not known, aged about 25 Years, Hindu, Motors Shop Business, Opp. LMB Bank, Madanapalle Road, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known.
33. Bharath, S/o Late Siva Rama Chari, aged about 28 Years Hindu, Computer Shop. Opp. L. M B Bank, Madanapalle Road, Palamaner, Chittoor District, A. P. Cell no and email address not known. ...**Respondents 1 to 33.**

The Petitioner filed the above IP to declare the Petitioner as insolvent one and the above case is posted to 24-04-2024 take notice and file objections if any otherwise the matter will be decided exparte one.

Sri. K. S. Rajendra Prasad,
Sri. B. S. Ashok Kumar,
A. Kavitha Rani
Advocates Palamaner.
Advocates for Petitioner.
Date 20-04-2024

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
మంగళవారం 23 ఏప్రిల్ 2024

ఉత్తమ ఫలితాల్లో ర్యాంకర్స్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ర్యాంకర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ధాత్రి 581, తనుషా 570, దీప్తిమాయి 569, సంజన 569, సాత్విక్ 559లను కరస్పాండెంట్ రమణారెడ్డి, డైరెక్టర్ జయశ్రీలు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంసిద్ధి క్యాంఫోర్డ్ వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చిత్తూరులోని మూడు క్యాంపు బ్రాంచ్‌లలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల అత్యధిక మార్కులు దీక్షిత్ 590, ద్వితీయ స్థానం వర్ష 589, తృతీయ స్థానం సాహిస్తా 588, సాధించగా ప్రణీత్ 587, శరవన్ 586, ప్రజల 586, మనోజ్ 586, షేక్ మహమ్మద్ 585, రఫా 588, మనోజ్ 586 మార్కులు సాధించారు. గణితం 17, తెలుగు 9, సైన్స్ 3, సోషల్ 3 మంది విద్యార్థులు 100మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటిన విద్యార్థులను సంసిద్ధి క్యాంఫోర్డ్ పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ట్రెండ్స్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పది ఫలితాల్లో మంగళం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మంగళం ట్రెండ్స్) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 82శాతం విద్యార్థులు పాసయ్యారని పాఠశాల హెచ్‌ఎం కేశవులు నాయుడు తెలిపారు. ఏ. జ్ఞాన శ్రీ 582, ఏ.రోహిత 572, ఎం. వెంకట మోహన్ కృష్ణ 569మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారన్నారు. 170మందికి గాను 139మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో పాసయ్యారని, 16మంది ద్వితీయ శ్రేణిలో, 13మంది తృతీయ శ్రేణిలో పాసై పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

చిన్నగొట్టిగల్లులో ప్రైవేట్ పాఠశాలలదే పైచేయి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల కంటే ప్రైవేట్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి పైచేయి సాధించారు. భాకరాపేట గీతాంజలి స్కూల్ విద్యార్థిని తీర్థసాయి 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆ స్కూలు విద్యార్థులు మహమ్మద్ 567, రెడ్డి చరణ్ 566 మార్కులు సాధించారు. చిన్నగొట్టిగల్లు, భాకరాపేట, రంగన్నగారి గడ్డ ప్రభుత్వ పాఠశాలల్లో 89శాతం పాసయ్యారు. మొత్తం 124మంది పరీక్షలు రాయగా 111మంది ఉత్తీర్ణత సాధించారు. భాకరాపేట సాయిరాం స్కూల్ విద్యార్థులు 572 మార్కులతో డి.జాహ్నవి టాపర్‌గా నిలిచింది. 19మందిలో 7మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. నారాయణ స్కూల్ విద్యార్థులు 14మంది రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

ఫలితాల్లో 'పట్టు' సాధించారు..!

ప్రజాశక్తి-పూతలపట్టు: మండలంలో 11ప్రభుత్వ, ఒక గురుకుల పాఠశాలలు ఉన్నాయి. 418మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 413మంది పాస్ అయ్యారు. 98.8శాతం ఉత్తీర్ణతతో పట్టు సాధించారు. ఎనిమిది పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణులయ్యారు. గురుకుల పాఠశాల విద్యార్థి తేజేష్‌నాయక్ 577మార్కులతో మొదటి స్థానం నిలవగా పూతలపట్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తేజశ్రీ 572 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. 567 మార్కులతో కొత్తకోట ప్రభుత్వ పాఠశాలకు చెందిన కార్తీక్ తృతీయ స్థానంలో నిలిచాడు. ఎంఈవో కృష్ణారెడ్డి విద్యార్థులను అభినందించారు.

వేదవ్యాస్ విజయఢంకా..

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు వేద వ్యాస్ విద్యానికేతన్ విద్యార్థి చెంచు గగన 595 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు కైవసం చేసుకుంది. కరస్పాండెంట్ బాల సరస్వతి, డైరెక్టర్ వేదవ్యాస్ అభినందించారు. డైరెక్టర్ వేదవ్యాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా అత్యధిక మార్కులు సాధిస్తూ వస్తున్నామని ఈ ఫలితాలు సాధించడానికి అధ్యాపక బృందం శ్రమిస్తూ వస్తున్నారని తెలిపారు. వారికి అభినందనలు తెలిపారు.

సత్యవేడులో సత్ఫలితాలు

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు మండలంలో పది ఫలితాల్లో విద్యార్థులు సత్ఫలితాలు సాధించారు. మాస్టర్స్ పాఠశాల విద్యార్థులు 586మార్కులు సాధించి భూమిక, జశ్వంత్‌లు మండల టాపర్స్‌గా నిలిచారు. అదే పాఠశాల విద్యార్థి హసిని 585 మార్కులతో 2వ ర్యాంక్, డి.శ్రీహిత, టి.హేమశ్రీ 584 మార్కులతో మండల 3వ ర్యాంక్, ఎం.సాయి గ్రీష్మిక 483 మార్కులతో 4వ ర్యాంక్, పి.రజిత 480 మార్కులతో 5వ ర్యాంకును సాధించారు. మాస్టర్ స్కూల్ పాఠశాల యజమాన్యం కే.చంద్రశేఖర్ రెడ్డి, ఎం.శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులను అభినందించారు.

ఫలితాల్లో 'ఆదర్శ'ం

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: యర్రావారిపాళ్యం ఆదర్శ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ఆదర్శంగా నిలిచారు. 69మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28మంది 500లకు పైగా మార్కులు సాధించారని ప్రిన్సిపల్ బీటీ శ్రీదేవి తెలిపారు. 572మార్కులతో మధుశ్రీ ప్రథమ స్థానం, చరణ్‌తేజ్ 571ద్వితీయ స్థానం, 564మార్కులతో దీపక్ తృతీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా కేవిబి పురం ఆదర్శ పాఠశాలలో 93మంది పది పరీక్షలు రాయగా 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. కె.చారుమతి 590, ఎం.లోహిత 573, పి.సరిత 570మార్కులు సాధించినట్లు తెలిపారు.

యాదమరిలో విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు విజయదుందుభి మోగించారు. యదమరి ఉన్నతపాఠశాల 90.5శాతం, కె.గొల్లపల్లె 87శాతం, పి.గొల్లపల్లె 81శాతం, వరిగపల్లె, కొటాల, డి.కె.చెరువు, 14కండ్రిగ ఉర్దు వంద శాతం ఫలితాలు సాధించింది. విద్యార్థులను ఎంఈవో రుక్మిణమ్మ, ప్రసాద్, హెచ్ఎం గిరిరాజా, లలితలు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: నారాయణవనం మండలంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. కస్తూరి 590, ప్రథమ స్థానంలో నిలబడగా 589మార్కులతో తాపిక రెండవ స్థానంలో 561మార్కులతో సోనాలియ తృతీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

దొరవారిసత్రం: పదవ తరగతి ఫలితాల్లో మహాత్మా గాంధీ జ్యోతిబాపులే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వందశాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కె.పంచజన్య 595మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ ర్యాంకులో నిలిచారు. కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య విద్యార్థులను ప్రశంసించారు. అదేవిధంగా మావిళ్ళపాడు ఆదర్శ పాఠశాలలో 67/61 మంది విద్యార్థులు ఉత్తీర్ణతతో 91.04శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమలత వెల్లడించారు. రేష్మ 547మార్కులను సాధించారు.

పుత్తూరు టౌన్: పుత్తూరు రూరల్ మండలం గోపాలకృష్ణ పురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పది పరీక్షల్లో సత్తా చాటారు. పాఠశాలలో 77 మంది పరీక్షలు రాయగా 77మంది ఉత్తీర్ణత సాధించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపల్ డిఎం చంద్రకళ పేర్కొన్నారు. వీరిలో ప్రథమ స్థానం నిలిచి ద్వితీయ స్థానంలో ఏకి దారి 567, స్వప్న551, భావన శ్రీ 546మార్కులు ఉత్తీర్ణత సాధించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, మండల విద్యాశాఖ అధికారి తిరుమల రాజు అభినందనలు తెలిపారు.

ఓజిలి: పది ఫలితాల్లో ఓజిలి మండల వ్యాప్తంగా 85శాతం మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో శైలజ తెలిపారు. మండలంలోని ఓజిలి, కురుగొండ, ఆత్తివరం, చిల్లమానుచేను, ఏపీఆర్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 240మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా ఇందులో 205మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ ఆర్ఎస్ విద్యార్థి బి.వాసుదేవ్ 557, హరినాథ్, విష్ణువర్ధన్ 554, మహేష్552 మార్కులు సాధించారు. కురుగొండ హరి ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 30మంది విద్యార్థులకు గాను 27మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్.కీర్తన 590, జె.హేమంత్ 571, కె.సుశాంత్ 559, పి.అస్గర్ ఆలీ 558, సిహెచ్ సుప్రియ 556మార్కులు సాధించారు. విద్యార్థులను పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బుచ్చినాయుడు కండ్రిగ: పది ఫలితాల్లో మండల కేంద్రంలో మూడు ప్రభుత్వ పాఠశాలలు, మూడు ప్రైవేట్ పాఠశాలలో బాలికలదే మొదటి స్థానం, మండలంలో మొదటి స్థానం సహజ వికాస్ విద్యార్థిని సంజన 581, ద్వితీయ స్థానం శ్రీనివాస్ తేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చెందిన గాయత్రి 576, అదే పాఠశాలకు చెందిన అఫ్రీన్ 571మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 570మార్కులు సాధించి మండలంలోని నాలుగవ స్థానాన్ని కైవాసం చేసుకున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు రమణయ్య తెలిపారు. మండలంలో పాఠశాలలలో శ్రీనివాస్ తేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 37మంది విద్యార్థులు పరీక్ష రాయిగా వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్, ఛైర్మన్ సుధాకర్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. అనంతరం సహజ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మండలంలో మొదటి స్థానం సాధించినందుకు ఎంతో ఆనందంగా తోపాటు సంతోషంగా ఉందని, ఎంతటి సంతోషానికి కారకులైన ఉపాధ్యాయ బృందానికి కరస్పాండెంట్ సురేష్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వార్డెన్లు సుభాషిని, రామయ్య తెలిపారు. బీసీ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో హరికృష్ణ 523మార్కులు సాధించినట్లు వార్డెన్ తెలిపారు.

కార్పొరేట్‌కు ధీటుగా..

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలంలోని తాల్వాయిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సువర్ణ 579మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించింది. జి.శివ చైతన్య తేజ 573మార్కులతో మండల ద్వితి స్థానంలోను, చెంబెడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్.నాగ తేజశ్రీ 565మార్కులతో తృతీయ స్థానంలో మార్కులు సాధించి కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచినందుకు మండల విద్యాధికారి శంకరయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

హిమజ విద్యాసంస్థ విజయఢంకా..

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని హిమజ విద్యాసంస్థలో పది ఫలితాల్లో 98.6శాతం ఫలితాలను సాధించడం జరిగింది. పాఠశాల చైర్మన్ ఎం.సురేంద్ర రాజు వివరాలను వెల్లడించారు. పరీక్షల్లో టిసి.దీపిక 585 మార్కులతో ప్రథమ స్థానం, బిఎం.సుజాత 579మార్కులతో ద్వితీయ స్థానం, ఎంజి.దీపక్ 576మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 75మంది విద్యార్థులకు 36 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.

కరస్పాండెంట్ యం.నిషీధ రాజు , అకాడమిక్ డైరెక్టర్ యం.రేష్మ హిమజ, ప్రిన్సిపాల్ ఈ.దీప, ప్రధానోపాధ్యాయులు తేజోవతి, విద్యార్థులను ఇతర ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

బాలికలదే హవా..

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: విజ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని పది ఫలితాల్లో పౌర్ణ వాదన 587సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. 35మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే నైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి 42 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 583యసిని మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచింది. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన 24మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా వంద శాతం సాధించారు. ఇందులో పోషిత 579 మార్కులతో స్కూల్ టాపర్గా నిలిచింది. వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లవి 589మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలంలో విద్యను అభ్యసించి మండల టాపర్గా నిలిచిన ఉపాధ్యాయులు అభినందించారు.

583 మార్కులతో పోషిత ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని సీఎస్ తేజ ఒలంపియాడ్, ఐటీ క్యాంపస్ విద్యార్థిని పోషిత పదవ తరగతి ఫలితాల్లో 583మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల డైరెక్టర్ రవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఫలితాల్లో 18మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచారన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ రవి

రత్నం స్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని శ్రీరాం నగర్ కాలనీలోని డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్ విద్యార్థులు విజయ పతాకం ఎగురవేశారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. స్నేహ సాయి జాదవ్ 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానం, పట్టణ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. విక్రాంత్ 587, చరణ్ 581, హాసిని ప్రియ 580 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా రత్నం పాఠశాల డైరెక్టర్స్ డాక్టర్ కృష్ణ కిషోర్, వాసంతి కిషోర్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల కు పూర్తిస్థాయి పటిష్టత ప్రణాళికలతో కూడిన బోధనను అందిస్తున్నామని, అందువలనే నూటికి నూరు శాతం ఫలితాలను సాధించగలిగామని తెలిపారు. ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, మేనేజర్ దైవజ్ఞ చారి ఉపాధ్యాయ బృందం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో ప్రకాశం విద్యాలయ ప్రభంజనం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రకాశం విద్యాలయ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ సందీప్ తెలిపారు. తమ పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షలకు 86మంది విద్యార్థులు హాజరైతే అందులో ప్రథమ పెద్దమస్ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని, నరేష్ 584, హరిణి 582, రిహాన్ 582, అభినవ రాజ్ 581, తిరుమలేష్ 581మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరాజ్, కరస్పాండెంట్ సందీప్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభ చాటిన విజయం విద్యార్థులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం విద్యాసంస్థల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు శృతి 591, సాయి పూజిత 584, లోకేష్ 584, యాషిక చౌదరి 579, సుచిత్రా రెడ్డి 578 మార్కులు సాధించారని అలాగే 540 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 28 మంది 500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 44మంది విద్యార్థులతో అతి తక్కువ మంది విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి తమ పాఠశాల అధ్యాపక బృందం బోధన పద్ధతులు ఒత్తిడి లేని విద్యా విధానం ఎంతగానో తోడ్పాటున అందించిందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజయం విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శైలజ మూర్తి, ప్రధానోపాధ్యాయులకు శ్రీదేవి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

విశ్వం పబ్లిక్ స్కూల్ విజయకేతనం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని విశ్వం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి తెలిపారు. విద్యార్థులు తమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని అందులో మేదిని 559, తేజస్విని 557, ఢిల్లీ బాబు 555, లిఖిత 554, గ్రీష్మ 552, చరణ్ చౌదరి 552 మార్కులతో తమ ప్రతిభను చాటారని తెలిపారు. 19 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని, గణితంలో 100కు 100 నలుగురు, తెలుగులో 100కు100 ఒకరు మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ జయచంద్ర రెడ్డి ప్రిన్సిపాల్ చిట్టిబాబు అభినందనలు తెలిపారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాసాగార్డెన్ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వందశాతం ఉత్తీర్ణత సాధించి కాసాగార్డెన్ ఖ్యాతిని చాటి చెప్పారు. మొత్తం 78మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరిలో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం గమనార్హం. కాగా 77మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఏ-గ్రేడ్ సాధించగా, ఒక్కరు మాత్రమే బి-గ్రేడ్ సాధించడం కొసమెరుపు. 589 మార్కులతో కే.తులసి, 580 మార్కులతో ఆర్. కౌసల్య కాసాగార్డెన్ టాపర్లుగా నిలిచారు. వీరిలో తులిసి రాష్ట్ర ర్యాంకు సాధించే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ప్రభావతి తెలిపారు. విద్యార్థులను ఆమె అభినందించారు.

పేదింట మెరిసిన విద్యాకుసుమం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న డి.లక్ష్మి 579 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ పాఠశాల హెచ్ఎం కుమారి వివరాలను వెల్లడించారు. తిరుమలయ్య స్కూల్లో చదివే డి.లక్ష్మి వ్యవసాయ కుటుంబం. తండ్రి ఆంజనేయులురెడ్డి, రూప దంపతులు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఉత్తమ ఫలితాలు రబట్టడంతో పలువురు అభినందించారు.

పదిలో బివికెకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: 2024 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బివికె.గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులో రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయదుందుభి మ్రోగించారని ఆ విద్యా సంస్థల చైర్మన్ బివి.కృష్ణారెడ్డి, సిఈవో ఆలేఖ్యరెడ్డి తెలిపారు. స్థానిక హథీరాంజీ కాలనీలని ఆ స్కూల్ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు ఎం.యశస్విని 595, ఎం.జాస్మిత 593, జ్ఞానసాయి హాసిని 593, రామ్‌కుమార్‌రెడ్డి 593, ఎం.ధనుష్ 593, టి.బాసితా యాదవ్ 592, బి.హరిప్రియ, సి.యశశ్వి, ఎన్.కుషిసాయి సత్య 591, ఎం.అఫ్రైగ్, బి.బావనసాయి, జి.నందిని, పి.భువనేష్ 590, బి.యశ్వితారెడ్డి 587, ఎం.మౌనిక 583, బి.యజ్ఞశ్రీ 580, టి.హాసిని 580 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్తులను వారు అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



పదిలో రాయలసీమ విద్యార్థుల హవా

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి 2024 పరీక్షా ఫలితాల్లో సురేంద్రరెడ్డి రాయలసీమ పబ్లిక్ స్కూల్‌విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో తమ హవా కొనసాగించారని ఆ స్కూల్ అధినేత కె.సురేంద్రరెడ్డి తెలిపారు. స్థానిక అశోక్‌నగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు కె.పరినిక రెడ్డి 586, డి.జాన్ ఐవాన్ క్రిస్టీ 575, జి.హేమనాత్ 566, సి.హన్నీ 562, బోడివారి శరణ్య 552, ఎస్.వినోద్ 552, బొల్లినేని రూప 549, ఎం.దీక్షిత 541, నాగలి దిల్లీ జశ్వంత్ 538, ఎస్.సోఫియా తస్నీమా 530, పి.నిఖిల్ బిన్నీ 529, ఎన్.సుఫియాన్ ఖాన్ 525, షైక్ సానా తస్లీమా 520, టి.యశ్వని 519, జి.కీర్తన 516, మంగాపురం దివ్య 510, గుంటికోలు బావన 505 మార్కులో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. 560పైగా నలుగురు విద్యార్తులు,500కు పైగా మార్కులు 17 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభాత్ ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: పది ఫలితాల్లో ప్రభాత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్తులు ప్రభంజనం సృష్టించారని ఆ స్కూల్ హెచ్ఎం డాక్టరు వి.జ్యోతి తెలిపారు. భవానీ నగర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ పది పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు బి.కీర్తన 589, పి.తరుణ్‌కుమార్ రెడ్డి 578, పి.భువనకృతి 565, జి.జశ్వంత్ 556, జి.పవన్‌సాయి 547మార్కులు సాధించి, స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్తులను ఆమె అభినందించారు.

'శశి' విజయకేతనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: శశి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్తులు అత్యధిక మార్కులతో విజయకేతనం ఎగురవేశారని ఆ పాఠశాల సిఈవో ఎన్‌విజి.ప్రసాద్, డీన్ డాక్టరు ఎన్.హరినాథ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఉషా మహేశ్వరి తెలిపారు. వరదరాజనగర్‌లో వారు మాట్లాడుతూ పది ఫలితాల్లో తమ విద్యార్థి వి.తన్మయి591తో టాపర్‌గా నిలిచిందాన్నారు. ఆజ్మీరబాను, తేజస్విని 581మార్కులతో పాటు 550కిపైగా 44శాతం, 500కు పైగా 75శాతం మంది విద్యార్తులు ఉత్తీర్ణత సాధించారన్నారు. సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులను అభినందించారు.

ఆర్‌సీ పురం ఫలితాలు అదరహో

ప్రజాశక్తి-రామచంద్రాపురం: పది ఫలితాల్లో ఆర్‌సీ పురం విద్యార్థులు 90.22 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు తెలిపారు. వారు మాట్లాడుతూ 9 ఉన్నత పాఠశాలల్లో 275మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 252మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. నెత్తకుప్పం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కుసుమ 568మార్కులతో ప్రథమ స్థానం, చాందిని 564 మార్కులతో ద్వితీయ స్థానం, ఇందు 559 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు వివరించారు. అనుప్పల్లి, ఎన్ఆర్ కమ్మపల్లి ఉన్నత పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

చంద్రగిరిలో 89.81శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు విద్యార్థులు 89.81శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లలిత కుమారి తెలిపారు. సోమవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11ఉన్నత పాఠశాలల్లో 570మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 510మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. చంద్రగిరిలోని శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) చెందిన విద్యార్థిని కే.చిన్మయి 588 మార్కులతో ప్రథమ స్థానం, మహాత్మ జ్యోతిరావు పూలే ఏపీ బీసీ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన కే.అనూష 582 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ.రంగంపేట చెందిన జి.హసినీ 567మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు వివరించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఏపీ బీసీ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే ఏపీ బీసీ బాలికల పాఠశాలలు, (చంద్రగిరి) కొట్టాల, ఏ.రంగంపేట ఉన్నత పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

టెన్త్‌లో గౌతమ్ టాలెంట్ ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: టెన్త్‌క్లాస్ పరీక్షా ఫలితాల్లో గౌతమ్ టాలెంట్ అండ్ ఐఐటి ఒలంపియడ్ స్కూల్ విద్యార్తులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఆ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. స్తానిక న్యూబాలాజీ కాలనీలోని గౌతమ్ టాలెంట్ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టెన్త్ పరీక్షలలో తమ విద్యార్థులు పి.హేమశ్రీ 595/600, కె.సుహాన 591, ఎ.లీనాశ్రీ 590 మార్కులతో స్కూల్ టాపర్లగా నిలిచారన్నారు. వీరితో పాటు మరింత మంది 500పైగా మార్కులు సాధించారని, ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్తులను ఆయన అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎస్‌సిలో గీతం బెస్ట్

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో గీతం స్కూల్ విద్యార్తులు అత్యుత్తమ మార్కులతో విజయం సాధించారని ఆ స్కూల్ కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన పాలడగు విజయ, ప్రిన్సిపాల్ కిన్నెర శ్రీదేవి తెలిపారు. స్థానిక భవానినగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్తులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కె.బానుప్రకాష్ 590/600 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. పరీక్షలకు హాజరైన తమ విద్యార్తులు 67 మందిలో 52 మంది 500కు పైగా మార్కులు సాధించడం సంతోషకరమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

సిల్వర్ ఓక్స్ విజయకేతనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సిల్వర్ ఓక్స్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేశారని ఆ స్కూల్ అధినేత కెఎస్.వాసు తెలిపారు. స్థానిక భవానినగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థి జి.జతిన్ భరద్వాజ్ 598 మార్కులతో రాష్ట్రంలో రెండో ర్యాంకు, స్కూల్‌లో ప్రథమ స్థానం సాధించారని, ఆర్.శ్రీహరి 592, ఎస్.అఫిక 589 మార్కులతో విజయకేతనం ఎగురవేశారని, వీరితో పాటు తమ స్కూల్ నుంచి 50 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతే 49 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

విజ్ఞాన దీప్తి విజయదుందుభి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని కొంగారెడ్డిపల్లికి చెందిన విజ్ఞానదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి గీతిక 592మార్కులు సాధించి టౌన్ టాపర్గా నిలిచిందని కరస్పాండెంట్ ప్రకాష్ చంద్రారెడ్డి తెలిపారు. జాహ్నవి 590, ఈషా 589, శరణ్య 583, శ్రీకర్582, తేజస్వి579, కీర్తన, 568, భావన568, హితైసి564 మార్కులు సాధించారని తెలిపారు. 550మార్కులకు పైగా 23మంది 500మార్కులకు పైగా 68మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారని పేర్కొన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి, మంజుల ప్రత్యేక అభినందనలు తెలిపారు.

హార్వర్డ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పది ఫలితాల్లో హార్వర్డ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపాల్ భాస్కర్ తెలిపారు. నందు యాదవ్ 549 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలవగా పోషణాప్రియ544, శిరీష543, మేఘన534, నషీర్ అలీ521, మోహిత521, స్నేహిత యాదవ్520, అక్షయ508, యశ్వంత్503, ప్రదీప్494, లిఖిత్493, నిరంజన్493 మార్కులు సాధించారని వివరించారు. విద్యార్థులను ఆయన అభినందించారు.

దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విజయఢంకా

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గిరింపేటకు చెందిన దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించిందని స్కూల్ కరస్పాండెంట్ యన్.ఆర్.ప్రసాద్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు రితీష్ 556మార్కులు సాధించగా, భవ్య 526మార్కులు సాధించింది. మంచి మార్కులతో పాసైన విద్యార్థులను కరస్పాండెంట్, హెచ్.ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

పేదింట మెరిసిన విద్యా కుసుమాలు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని 5 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో 239మంది పరీక్షరాయగా 185మంది పాసైయ్యారు. బాలాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గూడూరు రూరల్ మండలం తిరుపతిగారిపల్లి గ్రామానికి చెందిన ఆదురు పుష్పాఅకిలా 557 మార్కులు సాధించింది. మంజుషా 553మార్కులు సాధించింది.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ రామకృష్ణా రావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ రామకృష్ణారావు పోటీ చేయనున్నారు. ఈయన గతంలో తడ, వాకాడు, ఓజిలి, రాపూరు, గూడూరు ప్రభుత్వా ఆసుపత్రిలో డాక్టర్‌గా విధులు నిర్వహించారు. కోవిడ్ సమయంలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో విజయవాడ కమిషనర్‌గా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వల్ల రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఐదో రోజు ఆరు నామినేషన్లు ..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో సోమవారం ఆరుగురు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. పేరం నాగరాజునాయుడు (స్వతంత్ర), కుంట్రపాకు సురేంద్రబాబు (బీఎస్పీ), కుంట్రపాకు మునీశ్వర్ (బీఎస్పీ), అత్తిరాల పావని (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), రొమ్మాల నిరంజన్ రెడ్డి (జై భారత్ పార్టీ), వి.రమేష్ (స్వతంత్ర) అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని రవిశంకర్ రెడ్డి తెలిపారు.

అమరనాథరెడ్డి నామినేషన్‌కు జనం..

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మాజీ మంత్రి అమరనాథరెడ్డి నామినేషన్ కార్యక్రమా నికి బైరెడ్డిపల్లి మండలం నుండి అధికసంఖ్యలో టిడిపి శ్రేణు లు వివిధ వాహనాల్లో 2,500 మంది పైగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కిషోర్ గౌడు, జై కుమార్ గౌడు, భువనచంద్ర గౌడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

24 గంటల్లో వెండి సంగతి తేల్చాలి: బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని వెండిని అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపట్టాలని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. 24 గంటల్లోగా వెండి సంగతి తేల్చకుంటే మెరుపు ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. స్థానిక ఎన్టీఆర్ భవన్లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తీరాలయంలో వెండిని అమ్మేసి లక్షలు సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు చేస్తోంది తాను కాదని, 13 ఏళ్ల పాటు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడుగా ఉంటున్న హేమంత్ రెడ్డి అనే స్వయంగా బెంగళూరులోని భారతి అనే మహిళకు రూ.10లక్షలకు విక్రయించినట్లు తున్నాడని గుర్తు చేశారు. హేమంత్ రెడ్డి చేసిన తప్పులను తెలుసుకునీ, ఆ తప్పులను సరిదిద్దుకోవడంలో భాగంగా అపూర్వగా మారి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సాగించిన అవినీతి అరాచకాలను సాక్ష్యాధారాలతో సహ బయటపెట్టి ఎస్పీకి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే అనుచరుడు హేమంత్ రెడ్డికి బియ్యపు కుటుంబం వల్ల ప్రాణహాని ఉందనీ, ఆ విషయం తనకు ఫోన్లో చెప్పాడనీ, ఎలాంటి హాని జరిగినా ఎమ్మెల్యేనే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.7కోట్ల అవినీతి అంటూ ఆరోపణలు చేసిన ఓ వ్యక్తి ఆ ఆ మరుసటి రోజు గుండె పోటుతో మతి చెందాడనీ, ఓ ఆలయం బాధ్యతలు చూసే ఎమ్మెల్యే అనుచరుడు కూడా అనుమానస్పద రీతిలో ఉరేసుకుని మతి చెందాడని తెలిపారు. వీరి మరణాల వెనక కారణాలేంటో ప్రజలకు తెలియాలని డిమాండ్ చేశారు.

వెలకట్టలేని అభిమానం!

ప్రజాశక్తి- పలమనేరు: గంగవరం మండలానికి చెందిన ఇద్దరు చిన్నారులు మాజీ మంత్రి అమరనాథరెడ్డి పై తమ వెలకట్టలేని అభిమానాన్ని చాటుకున్నారు. ఆ చిన్నారుల కోరిక మేరకు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. గంగవరం మండలం మేలుమాయి పంచాయతీలోని గుండ్లపల్లి గ్రామంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి నాలుగు నెలల క్రితం ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన జయరామి రెడ్డి కుమార్తెలు గీతిక, షాలినీలు తాము పొదుపు చేసి దాచుకున్న (కిడ్డి బ్యాంకు) హుండీ సొమ్మును ఆయనకు అందించి ఈ సొమ్మును నామినేషన్ కోసం వాడుకోవాలని కోరారు. దీంతో చిన్నారులు అభిమానంగా అందించిన ఆ హుండీని దేవాలయంలో పూజల అనంతరం పగలగొట్టి అందులోని రూ.4701 సొమ్మును నామినేషన్ దరఖాస్తు సొమ్ము కోసం వాడుకొని ఆ చిన్నారుల కోరికను తీర్చారు. ఈ అంశాన్ని చూసిన పలువురు ఓ వైపు చిన్నారుల అభిమానం వెలకట్టలేనిదైతే, ఆ అంశాన్ని నాలుగు నెలల తర్వాత కూడా గుర్తుంచుకుని మాజీ మంత్రి వారి కోరికను తీర్చడం గొప్ప విషయమని కొనియాడడం విశేషం.

టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ నామినేషన్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సోమవారం తన నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందజేశారు. ఈసదర్భంగా పట్టణంలో ఆర్టీసీ డిపో నుంచి భారీ ర్యాలీగా సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్‌కు నామినేసన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట నాయకులు తానంకి నానాజీ, కనుమూరు హరిచంద్రారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, తీగల చంద్రశేఖర్, చంద్రనీల్, బైరప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి మురళిమోహన్ నామినేషన్

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు కూటమి అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ అట్టహాసంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉదయం 11 గంటలకు పూతలపట్టు సమీపంలోని రంగంపేట క్రాస్ నుంచి భారీ ప్రదర్శనగా బయల్దేరి పూతలపట్టు తహశీల్దారు కార్యాలయంకు చేరుకున్నారు. ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చిన్నయ్యకు అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూతలపట్టు అంటే తెలుగుదేశం పార్టీ ప్రభంజనమని, జనసేన, బిజెపితో తోడై తెలుగుదేశం పార్టీ తొడ గొట్టి వస్తుంటే వైసీపి నాయకుల్లో వణుకు పుడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఆపడం ఎవరితరం కాదని చెప్పడానికి వచ్చిన జనసందోహమే ఉదాహరణ అని చెప్పారు. నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని మురళిమోహన్ హామీ ఇచ్చారు.

పసుపుమయమైన పలమనేరు

అట్టహాసంగా అమర్నాథ్ రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-గంగవరం: పలమనేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి అమర్నాథ్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. పలమనేరు ఎద్దులవీధి నుండి బజారు వీధి మీదుగా ఆర్డీవో కార్యాలయం చేరుకుని నామినేషన్ పత్రాలు సమర్పించారు. వీరితోపాటు జనసేన, బిజెపి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించడమే పోలీసుల కర్తవ్యం

తిరుపతి ఎస్‌పి కృష్ణ కాంత్ పటేల్

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తిరుపతి జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా, సజావుగా నిర్వహించడమే లక్ష్యమని తిరుపతి ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అన్నారు. ఆదివారం రామచంద్రాపురం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ బూత్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకునేందుకు పోలింగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. గత సార్వత్రిక ఎన్నికలలో రీ పోలింగ్ నిర్వహించిన కొత్త కండ్రిగ, కమ్మపల్లి, వెంకటరామాపురం పోలింగ్ కేంద్రాల వద్ద క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఇదివరకే ఏర్పాటు చేసి ఉన్న మౌలిక వసతులను పరిశీలించి, పోలింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి స్థానిక పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద తప్పకుండా వీడియోగ్రఫీ ద్వారా ప్రతి విషయాన్ని రికార్డు చేస్తూ కేంద్ర సాయుధ బలగాలతో అదనంగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ రోజున తమ పరిధిలో ఎక్కడ ఏమి జరిగినా సదరు ఎస్‌హెచ్ఓ లు నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకునే విధంగా భౌగోళికంగా సరైన అవగాహన కలిగి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి డిఎస్పి శరత్ రాజ్కుమార్, సిఐఎం రామయ్య, ఎస్సై ఏ చిరంజీవి, సిబ్బంది రైటర్ సురేష్, త్యాగరాజు, ధనుంజయులు, యోబు, సురేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్

ఓటుతో అవినీతిపై వేటు వేయండి : బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఓటుతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అవినీతిపై ఒక్క వేటు వేయాలని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన 200 మంది యువకులు సోమవారం టిడిపిలో చేరారు. వీరిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, నవీన్ ముఖ్యులుగా ఉన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్లో యువతకు టిడిపి కండువాలు కప్పి సుధీర్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అవినీతి పాలన అంతం కావాలంటే యువత చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఎక్కడ పరిశ్రమలు రాలేదనీ, యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు దక్కలేదనీ, గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత అవినీతిపరులకు ఓటు వేయాలా..! లేక అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలా తెల్చుకోవాలని సూచించారు. టిడిపి విద్యార్థి విభాగం నాయకుడు కోటాక లక్ష్మణ్ పాల్గొన్నారు.

దేవస్థానంపై బురద జల్లొద్దు
ఆలయ పాలకమండలి చైర్మన్

రాజకీయ లబ్ధి కోసం దక్షిణ కైలాసమైన శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంపైన బురద జల్లొద్దని ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు సూచించారు. ఆలయం నుంచి అనుమతుల్లేకుండా వెండి కాదు కదా గుండు సూది సైతం బయటకు పోదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి ఆయన బోర్డు సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఆలయంలోని వెండి తీసుకువెళ్లి బెంగళూరులో విక్రయించి, ఆ సొమ్మును ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుటుంబానికి ఇచ్చినట్లు ఆరోపణ చేస్తున్న హేమచంద్ర రెడ్డి, అతని ఆరోపణపై బొజ్జల సుధీర్ రెడ్డి స్పందిస్తున్న తీరును సందర్భంగా ఆయన ఖండించారు. ప్రపంచ ఖ్యాతి పొందుతున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పై బురద చల్లడం తగదన్నారు. ఆలయం నుంచి సూది తీసుకువెళ్లాలన్నా తప్పనిసరిగా ఎస్పీఎఫ్ పోలీసుల అనుమతి ఉండాలని, అలాంటిది వెండి తీసుకెళ్లినట్టు చెప్పడం ఎలా కుదురుతుంది అన్నారు. ఈ ఆరోపణలపై తమకు గానీ, ఈవోకు గాని నేరుగా ఫిర్యాదు అందలేదన్నారు. తిరుపతిలో ఎస్పీకి ఫిర్యాదు చేశామని చెప్పారు కానీ తిరుపతి ఎస్పీ నుంచి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకి ఎలాంటి విచారణ నోటీసు రాలేదన్నారు. దేవస్థానంలో ఏదైనా అవకతవక జరిగి ఉంటే నిర్దిష్ట ఫిర్యాదొస్తే దానిపై విచారణకు వెంటనే ఆదేశిస్తామని, అంతేకానీ అసత్య ఆరోపణలతో రాజకీయ అవసరాల కోసం ఆరోపణలు చేయడం శ్రీకాళహస్తి క్షేత్ర ప్రతిష్టలు దెబ్బతీయడం తగదన్నారు. దీనిపై ఈవో కూడా స్పందిస్తారని అసత్య ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోమని తాము కూడా కోరామన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి దేవస్థానంపై ఆరోపణలు చేయడం, ఆందోళన చేస్తా, ముట్టడి చేస్తాం అనడం తగదన్నారు. ఎలాంటి విచారణకైనా సంసిద్ధంగా ఉన్నామని, మీరు అవినీతి జరిగిందనుకుంటే ఎలాంటి విచారణ జరిపించినా తమకు సమ్మతమే అన్నారు.

ఎమ్మెల్యే చెబితే గుడిలో
వెండి పాత్రలు దొంగిలించా..!!

శ్రీకాళహస్తి ఆలయం ఎదుట స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాజీ అనుచరుడు హేమచంద్రా రెడ్డి సోమవారం ప్లకార్డులతో హల్‌చల్ చేశాడు. స్వామివారికి వినియోగించే వెండి పాత్రలను గతంలో తన చేత ఎమ్మెల్యే చోరీ చేయించారని ఆరోపించారు. ఆ పాత్రలను బెంగళూరులోని భారతి అనే మహిళకు రూ.10లక్షల విక్రయించానని, తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపాడు. తాను చేసిన తప్పుకు శిక్షగా ఆలయం ఎదుట శివయ్యను క్షమాపణ కోరుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే ఆయన కుటుంబం వలన తనకు ప్రాణహాని ఉందని, తనకు ఏమి జరిగినా ఎమ్మెల్యేదే పూర్తి బాధ్యతని స్పష్టం చేశారు. మరో పది రోజుల్లో ఎమ్మెల్యే భూభాగోతం కూడా వెలికి తీస్తానని మీడియాకు తెలిపారు.

చంద్రబాబును ఎలా నమ్మాలి?: రామ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్: 'ఒకప్పుడు బటన్ నొక్కడం వల్ల రాష్ట్రం అప్పుల పాలు అవుతుందన్న చంద్రబాబు నేడు అదే పథకాలను అమలు చేస్తామంటే నమ్ముతామా?' అంటూ పారువోలు గ్రామ పంచాయతీ రోడ్ షోలో సోమవారం వైసిపి అభ్యర్థి రాంకుమార్ రెడ్డి అన్నారు. వెంకటగిరి మండలంలోని పారువోలు, శివగిరి, చింతలమాను కండ్రిగ, సిద్దవరం, బాలసముద్రం, చింతగుంట గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో సమస్యలు పరిశీలించాలని ప్రత్యేకించి సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్ పూర్తయితే ఈ ప్రాంత ప్రజలు పంటలు పండించుకోవడానికి నీటి సమస్య లేకుండా వుంటుందన్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ఒకప్పుడు సంక్షేమ పథకాల వల్ల అప్పుల పాలు కావాల్సి వస్తుందన్న చంద్రబాబు నేడు అదే పథకాలను అమలు చేస్తామని చెబితే ఎలా నమ్మాలి?' అని ప్రశ్నించారు. వెంకటగిరి రాజా సర్వజ్ఞకు యాచంద్ర మాట్లాడుతూ పంచాయతీ వైసీపీకి కంచుకోటగా ఉందని అందరూ కలిసికట్టుగా ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి, ఎమ్మెల్యే అభ్యర్థి నేదురు మల్లి రామకుమార్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి గురుమూర్తి, వెంకటగిరి మండల వైసీపీ అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కళ్యాణి, కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, చిట్టి హరి కృష్ణ, శివారెడ్డి, సదానంద రెడ్డి, వెంకటరత్నం రాజు, పంజం ధనంజయ, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెస్ బాబును గెలిపించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపు

ప్రజాశక్తి -బంగారుపాలెం: పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెస్ బాబును గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. సోమవారం బంగారుపాలెం లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉంటూ అధికార పార్టీ అహంకారానికి, అరాచకానికి గురై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెస్ బాబును గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఇండియా వేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా నినాదం తీసుకొని పనిచేస్తున్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో ఏడు నియోజక వర్గాల్లో ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఉద్యోగులకు, కార్మికులకు, ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఇండియా వేదిక పనిచేస్తున్న ప్రజా సమస్యల అజెండాగా ఉండే విధంగా పని చేస్తామని పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. బంగారు పాలెం మండలంలో జరుగుతున్న అధికార పార్టీ దౌర్జన్యాలను అరికట్టాలని దీనికోసం ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలు అందరూ ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఇండియా ఫోరం అభ్యర్థి విజయానికి కృషి చేస్తారని తెలిపారు.

టిడిపిలో వైసిపి ఎంపిటిసి చేరిక

ప్రజాశక్తి - ఓజిలి: వైసీపీ ఎంపీటీసీ కల్లూరు విజయమ్మ వైసిపిని వీడి టీడీపీ కండువా కప్పుకున్నారు. మండల పరిధిలోని గ్రద్దగుంట వైసిపి ఎంపీటీసీ కల్లూరు విజయమ్మ తోపాటు పలువురు టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు సమక్షంలో సూళ్లూరుపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని పున్నేపల్లి , కర్ర బల్లవోలు , సగుటూరు , గుర్రంకొండ గ్రామాల్లో టిడిపి అభ్యర్థి డాక్టర్ విజయశ్రీ , నియోజవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రమణ్యం ,మాజీమంత్రి పరసా వెంకటరత్నం సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ, టిడిపి సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు , రాయపనేని సతీష్ నాయుడు , దాసరి నిరంజన్ , దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: తిరుపతి నియోజకవర్గం 26వ డివిజన్ నవాబ్ పేట ముస్లింలు 150 మంది వైసిపిని వీడి పులుగోరు మురళి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. పులిగోరు మురళి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెబి శ్రీనివాస్, కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, టిడిపి ముస్లిం విభాగం ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని 20వ డివిజన్ పరిధిలోని ఇరువారం, హౌసింగ్ కాలని, పీ హెచ్ కాలనీలలో వైసీపీకి చెందిన 150 కుటుంబాలు టీడీపీలో చేరారు. కార్పొరేటర్ అశోక్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రాహుల్, క్రిస్టియన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు డేవిడ్ బిల్లా,టిడిపి నేత మోహన్, రమేష్ ల ఆధ్వర్యంలో బీవీ రెడ్డి కాలనీలో గురజాల జగన్మోహన్ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి -తొట్టంబేడు: మండలంలోని తాటిపర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని పోలింగ్ కేంద్రాన్ని సోమవారం తహశీల్దార్, ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, ఈఓఆర్‌డిలు పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, కరెంటు, ఇంటర్నెట్ సౌకర్యం, టాయిలెట్, ఫర్నిచర్, ర్యాంపు, వీల్ చైర్ మొదలైన సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దారు సూచించారు. ఈనెల 24వ తేదీ నుండి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నందున అందరూ బిఎల్వోలు పోలింగ్ కేంద్రాలుగా వున్న పాఠశాలలలోని ప్రధానోపాధ్యాయులను సంప్రదించి తాళాలు తీసుకొని వీఎల్ఓల దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. తదుపరి బసవన్న గుంట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం: ఆదిమూలం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: పార్టీలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని అందరూ తన విజయానికి కృషి చేయాలని సత్యవేడు టిడిపి కూటమి అభ్యర్థి ఆదిమూలం పేర్కొన్నారు. సందేహాలు వద్దని ఎవరికి ఏ రకంగా గుర్తింపు ఇవ్వాలో న్యాయం చేస్తానని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సత్యవేడు పర్యటన అనంతరం బి ఫామ్ కూడా ఆదిమూలంకు అందించారు. అభ్యర్థిని మారుస్తారని సందేహాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో అన్ని మండలాల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ఆదిమూలంను కలిసి క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణపై చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సత్యవేడు, నారాయణవనం, బుచ్చినాయుడు కండ్రిగ తదితర ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు ఆదిమూలంను కలిశారు.

టిడిపిలో కొనసాగలేకే రాజీనామా: ఎస్సీ సెల్ అధ్యక్షుడు గౌతమ్

ప్రజాశక్తి- నాయుడుపేట: టిడిపి నాయకులతో కొనసాగలేకే ఆ పార్టీకి రాజీనామా చేశానని నాయుడు పేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరునామల్లి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. గత కొన్ని సంవత్స రాలుగా టిడిపిపై, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుపై ఉన్న అభిమానంతో ఇన్నాళ్ల ఆ పార్టీలో కొనసాగానని పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ కోసం ఎంతో శ్రమించానని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోని పార్టీ నాయకుల్లో కష్టపడే వారికి గుర్తింపు లేదని కుల వివక్ష ఎక్కువగా ఉందని కొంత మంది నాయకులు

యువకుల్ని పార్టీలో ఎదగనీ యకుండా పార్టీ కోసం కష్టపడే వారిని ఆ పార్టీలో కొనసాగ నివ్వకుండా చేస్తు న్నారని తెలిపారు. అనవసర రాజకీయాలు చేస్తూ ఆధారాలు లేని ఆరోపణలతో తమపై కేసులు పెడుతు న్నారని ఇలాంటివి ఎన్నో జరుగుతున్నా నాయకులు ఎవరూ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల ఆగడాలు భరిస్తూ ఇకపై పార్టీలో కొనసాగలేనని రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: కార్వేటినగరం మండలంలో జీడి నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని కోరుతూ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి కుమార్తె ప్రతిభా గాంధీ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని కెవిఎం పురం, కెవిఎం పురం దళితవాడ, గొల్లఇండ్లు, దళితవాడ గ్రామాలలో సోమవారం ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ రెండు లక్షలకు పైగా లబ్ధి చేకూర్చామని ఎంపిపి లత బాలాజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సేకరాజు జిల్లా వైసీపీ కోశాధికారి ధనంజయ రెడ్డి, మాజీ కన్వీనర్ ధనంజయ వర్మ, సర్పంచులు గుణవతి, లోకనాథం నాయుడు, ధనశేఖర్ వర్మ, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, మండల జేసీఎస్ ఛైర్మన్ పురందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రచారం

బైరెడ్డిపల్లి: మండలం లోని వెంగంవారి పల్లి పంచాయ తీలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి జగనన్న గడిచిన ఐదేళ్లలో

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

చేసిన సుపరిపాలన, సంక్షేమాన్ని వివరి స్తూ ఈ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్య ర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి , ఎంపీపీ రెడ్డెప్ప , జెడ్పిటిసి కేశవులు స్థానిక సర్పంచ్ రవిచంద్ర బాబు , మండల, పంచాయతీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కోట : కోట మండలంలోని శ్యామసుందర పురంలో నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మేరిగ రేవంత్ చక్రవర్తి సోమవారం ప్రచారం నిర్వహించారు. శ్యామసుందర పురం గ్రామస్థులకు అన్నీ విధాలుగా అభివృద్ధి పనులు చేస్తామని వినోద్ కుమార్ రెడ్డి, రేవంత్ చక్రవర్తి లు హామీ ఇచ్చారు. పలువురు గ్రామస్థులు వినోద్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో చర్చించి త్వరలో నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎంపిడివోకు రాజీనామా సమర్పిస్తున్న వలంటీర్లు

14 మంది వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం టి గడ్డూరు యం.కొత్తూరు పంచాయతీలలోని14 మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా ఎంపీడీఓ రాజీనామా పత్రం అందించారు. రాబోయే ఎన్నికలలో వైసిపి తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వెంకటే గౌడ విజయానికి ప్రచారంలో పాల్గొంటామని 14 మంది వలంటీర్లు విలేకరుల ప్రతినిధులకు తెలిపారు.

తొట్టంబేడులో15 మంది రాజీనామా

తొట్టంబేడు: మండలంలోని పెద్ద కన్నలి గ్రామ సచివాలయంలో 14 మంది వాలంటీర్లు కాసరం గ్రామ సచివాలయం లో ఒక వాలంటీరు తమ వాలంటీరు ఉద్యోగానికి రాజీనామా చేశారు. వీరి రాజీనామాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.ఐ జాక్ ప్రవీణ్ కు సోమవారం అందించారు. రాజీనామాలకు కుటుంబ ఆర్థిక సమస్యలు, వ్యక్తిగత కారణాలు అని వాలంటీర్లు తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 46 మంది తమ వాలంటీరు ఉద్యోగానికి రాజీనామా చేశారు.

బిఎన్ కండ్రిగలో..

బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని బి యన్ కండ్రిగ మండలంలో కంచన పుత్తూరు, పుత్తూరు గ్రామ సచివాలయ పరిధిలోని వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి స్థానిక ఎంపిడిఓకు తమ రాజీనామా పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ విజయానికి కృషి చేస్తామని అందుకోసమే వాలంటీర్‌గా రాజీనామా చేశామని పేర్కొన్నారు.ఎంపీడీవో కు రాజీనామా పత్రాన్ని అందించారు.

ఏర్పేడులో..

తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని ఎ అనిత, కె బాలసుబ్రహ్మణ్యం, జె దొరబాబు, పి లోకనాథం, ఎస్ రాజేశ్వరి రాజీనామా పత్రం ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి కె గిడ్డయ్య కి అందించారు.

కోట: కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 17 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం వరకు పలు గ్రామాల నుండి 65 మంది వాలంటీర్లు రాజీనామా చేయగా, సోమవారం 17 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మండల పరిధిలోని ఇప్పటివరకు అన్ని పంచాయతీల నుండి మొత్తం 82 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకే ప్రాధాన్యత: గురజాల ప్రతిమ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : మహిళల ప్రాధాన్యతకే సూపర్ సిక్స్ పథకాలను టిడిపి అధికారంలోకి రాగానే అమల్లోకి తెస్తుందని గురజాల ప్రతిమ పేర్కొన్నారు. చిత్తూరు 23వ డివిజన్ పరిధిలోని జానకారపల్లి, టెలిఫోన్ కాలనీ, అంబేద్కర్ వీధి, జానకారపల్లి హరిజన వాడల్లో క్లస్టర్ ఇన్‌ఛార్జి అశోక్, వార్డు ప్రెసిడెంట్ మురగేశన్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గురజాల జగన్మోహన్, దగ్గుమళ్ల ప్రసాదరావు లకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరి, నేతలు లీలావతి, ఉదయశ్రీ, అను, లత, బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలు పయణి, కుమరన్, చల్లపయన్ టిడిపి,బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓట్లేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు తనయుడు సీకే సాయి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం 44 వ డివిజన్ లోని శివాలయం, వీరభద్ర కాలనీ, బజారు వీధి, బజారు వీధి, మార్కెట్ చౌక్ లలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తకులు, ప్రజలతో మాట్లాడి వైసిపి అరాచకాలను వివరించి ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గురజాల జగన్మోహన్, దగ్గుమళ్ల ప్రసాదరావులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జయకుమార్, నేతలు వెంకటేష్ అచ్చారి, అత్తు, కుయ, మోహన్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గురజాల ప్రతిమ

పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం ఎఎంపురం (అబ్బీ కండ్రిగ)పంచాయతీ లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా క్షత్రియుల ఆధ్వర్యంలో నగరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌కి ఓటు వేయాలని కోరుతూ క్షత్రియుల సంఘం నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర రాజు, మాజీ సర్పంచ్ రఘు రాజు, మణిరాజు, పిసి కృష్ణమరాజు (శాంతి థియేటర్), బాబు రాజు, శ్రీధర్ రాజు, కోనేటి రవి రాజు, రావిళ్ల మాధవ నాయుడు పాల్గొన్నారు.

రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ సోమవారం తిరుపతి రూరల్ మండలం, ఒటేరు పంచాయతీలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామ్‌కుమార్‌రెడ్డి దిశానిర్దేశం

ప్రజాశక్తి - వెంకటగిరి: ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి మున్సిపాలిటీ 5,6వ వార్డు నాయకులకు నేదురు మల్లి నివాసంలోని వెంకటగిరి మున్సిపాలిటీ 5,6వ వార్డుల నేతలతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. వార్డు లోని ప్రతి వైసిపి కార్యకర్తను సమన్వయం చేసుకొని ఎన్నికలను నిర్వహించా లన్నారు. ఎన్నికలకు మూడు వారాల సమయం మాత్రమే ఉందని ఆ మేరకు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం శ్రమించా లన్నారు. నియోజక వర్గంలో ఉన్న పోలింగ్ బూత్‌లు గత పోల్ కన్నా అత్యధిక శాతం ఓట్ల శాతం నమోదుకు చర్యలు తీసు కోవాలని సూచించారు.

మాతృశ్రీ ప్రభంజనం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: మాతృశ్రీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ కె.సుధాకర్‌నాయుడు తెలిపారు. రైల్వే కాలనీలో ఆయన మాట్లాడుతూ కె.నంద కిషోర్ 594 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. 66మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారని, అందులో 44 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

రెడ్ చెర్రీస్ విజయదుందభి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: పది ఫలితాల్లో రెడ్ చెర్రీస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో విజయదుందభి మ్రోగించారని ఆ పాఠశాల డైరెక్టర్ సునీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. అవిలాల సమీపంలోని ధనలక్ష్మీనగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగాణంలో విలేకరులతో మాట్లాడుతూ రెడ్‌చెర్రీస్ విద్యార్థి బి.ధన్యశ్రీ 595మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. ఈ.జాహ్నవి 594, కెవి.చైతన్య 593, వి.మౌనీష్, ఎ.అనూషా, ఎస్.ప్రియవర్షిణి 591మార్కుతో అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. తమ విద్యార్థులు అత్యధిక మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. తమ పాఠశాల నుంచి పరీక్షలకు హజరైన 177మంది విద్యార్థుల్లో 134మంది 500కు పైగా మార్కులు సాధించి సత్తాచాటారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ సునీల్ కుమార్

పదిలో నారాయణాదే పై చేయి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాలలో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో రాష్ట్రంలో ప్రథమ, ద్వితీయస్థానాలను కైవాసం చేసుకుని పై చేయి సాధించారని ఆ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు, డీన్ శ్రీనివాసులు, ఏజిఎం కిషోర్, ప్రిన్సిపాల్ వంశీకృష్ణ తెలిపారు. స్థానిక వెస్టు చర్చ్ సమీపంలోని ఆ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తిరుపతికి చెందిన తమ విద్యార్థి హర్షిత్ 598 మార్కులతో రాష్ట్ర ద్వితీయ ర్యాంక్‌ను సాధించి, నారాయణ విద్యాసంస్థల విజయానికి ప్రత్యేకగా నిలిచాడని తెలిపారు. మొత్తం 137 మంది విద్యార్థులలో 500 మార్కులు పైగా 130 మందికి రావడం సమస్త గొప్పతనానికి నిదర్శనమని 100 శాతం ఉత్తీర్ణతతో వందకి వంద మార్కులు సబ్జెక్టుల వారిగా తెలుగు 10, హిందీ ఒకటి ఇంగ్లీష్ ఒకటి గణితం 52 సైన్సు 15 సోషల్ 14 ఈ ఫలితాలు నారాయణ విద్యాసంస్థల విజయాలు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అబినందించారు.

ఎస్ఎస్‌సి ఫలితాలలో శ్రీ చైతన్య విజయభేరి

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ముగ్గురు అత్యధిక మార్కులు 598 సాధించి విజయభేరి మ్రోగించారని ఆ స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని ఎస్‌జిఎస్ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న ఆ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 597 మార్కులతో ఆరు మంది విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారని, 15 మంది విద్యార్థులు 596, 31 మంది విద్యార్థులు 595 మార్కులు సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు 524 మంది 590 ఆ పైన, 2353 మంది విద్యార్థులు 580 ఆ పైన మార్కులు సాధించారని ఆమె తెలిపారు. మాథ్స్ సబ్జెక్టులో 100కు 100 మార్కులు 3370 మంది విద్యార్థులు, సైన్స్ సబ్జెక్టులో 100కు 100 మార్కులు 945 మంది విద్యార్థులు, తెలుగు సబ్జెక్టులో 100కు 100 మార్కులు 1745 మంది, మొత్తం 7394 మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో 100కు 100మార్కులు సాధించారని తెలిపారు. అదేవిధంగా శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కు 600కు గాను 509, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 98.9 శాతం, 132 బ్రాంచ్లు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయి పేర్కొన్నారు. తిరుపతి జోన్‌లో స్టేట్ టాప్ మార్కులు సాధించిన పి. సాయిలాస్య 598, యం. వన్సిక 597, జె. శ్రావణి 597, బి. లక్ష్మిప్రియ 595, జాన్ విక్టర్ 595, లక్ష్మీ తేజ 595, లక్ష్మీ మానస 595, కె. సాహిత్ 595, జోషిణి 595, షేక్ రుహినాజ్ 595, మానస క్రిష్ణ 595.590 ఆపైన వచ్చిన విద్యార్థులు 40 మంది, 580 ఆపైన 147, 570 ఆపైన 175 మంది, 560 ఆపైన 192 మంది విద్యార్థులు ఘనవిజయం సాధించారని తెలియజేశారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బందాన్ని, కోఆర్డినేటర్లును, ప్రిన్సిపాల్ అభినందించారు.

భాష్యం ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: పది ఫలితాల్లో భాష్యం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ, జోనల ఇన్‌ఛార్జ్ లక్ష్మణ్ తెలిపారు. న్యూ బాలాజీ కాలనీ వద్ద వారు మాట్లాడుతూ విద్యార్థి జి.దీపిక 597మార్కులతో టాపర్‌గా నిలిచిందన్నారు. జి.ప్రేమ్ కుమార్ 593, కె.అబ్దుల్ ఫైజాన్ 593, వై.హరజీత్‌రెడ్డి 592, ఎల్.వేదిక కృష్ణ 590, ఎస్.తనీస్ 590, మార్కులు సాధిచంఆరన్నారు. తమ విద్యార్తులు ఆరు మంది 590కి పైగా మార్కులు, 53 మంది 550కిపైగా, 114 మంది 500కు పైగా మార్కులు సాధించారన్నారు. పరీక్షలు రాసిని ప్రతి ఇద్దరులో ఒకరికి 500కు పైగా మార్కులు, మ్యాథ్స్‌లో ప్రతి ఇద్దరిలో ఒకరికి 90కి పైగా మార్కులు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

టెన్త్‌లో బాబా విద్యార్థులు ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి సిటి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీబాబా విద్యానికేషన్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటారని ఆ స్కూల్ చైర్మన్ డాక్టరు ఎల్.రమేష్ బాబు తెలిపారు. స్థానిక బైరాగిపట్టెడలోని ఆ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతిలో తమ విద్యార్థి ఫర్జానా 581 మారులతో స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. బి.మౌనిశ్రీ 568, కె.బావన్ 568, మార్కులు సాధించారని, తమ స్కూల్‌కు చెందిన 17 మంది విద్యార్తులు 500కు పైగా మార్కులును సాధించారని వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అబినందించారు. వారికి సహకరించిన ఉపాద్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

లిటిల్ ఏంజెల్స్ హావా..

ప్రజాశక్తి-తిరుపతి సిటీ



పది ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి హావాను కొనసాగించారని లిటిల్ ఏంజెల్స్ సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం కేశవాయనగుంటలో ఆయన మాట్లాడుతూ బి.లావణ్య 553మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. జె.జ్ఞానేశ్వరి 542, బి.లోహిత్ 513, ఓ.రిషిత 483, పి.శరీష్మా 466, ఎ.సంతోష్ 463, ఎన్.కన్నీయప్పన్ 458, ఎం.చైతన్యకృష్ణ 457, డి.జ్ఞానదీపిక యాదవ్ 445, ఎ.రజిత 443, వై.హర్షవర్ధన్ 440, ఎం.చంద్రు 343, టి.విగ్నేష్ 425, టి.సంతోష్ 419, ఎం.రేణుగ అరవింద 417, ఎన్.కరుపుస్వామి 410మార్కులతో ఉత్తమ పలితాలు సాధించారన్నారు. విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల అధినేత ఎం.రమాదేవి, హెచ్ఎం ఎస్.శర్వాణి పాల్గొని అభినందించారు.

ప్రజల అజెండా కావాలి

సిపిఎం ఎన్నికల ప్రణాళిక విడుదల

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ప్రజాసమస్యల పరిష్కారంకై తాము నిర్వహిస్తున్న ఉద్యమానికి ప్రజలు అండగా నిలబడి తాము బలపరుస్తున్న ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా నేతలు పిలుపునిచ్చారు. స్థానిక యశోదానగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఎన్నికల ప్రణాళిక పుస్తకాలను, బ్రోచర్లను సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నేతలు కందారపు మురళి, టి.సుబ్రహ్మణ్యం, మాధవ్, జయచంద్ర, సాయిలక్ష్మి, వేణుగోపాల్, బుజ్జి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఎం నేతలు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, టిడిపి, జనసేన కూటమిని నిరంకుశ వైసీపీని ఓడించమని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను తిరుపతి జిల్లాలో ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు చేయాలని రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని కాపాడాలని, అధిక ధరలు అరికట్టాలని, అన్ని పంటలకు మద్దతు ధరచట్టం చేయాలని, కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, గ్రామ వార్డు వలంటీర్ల పనిలో రాజకీయ జోక్యం లేనివిధంగా వ్యవస్థీకతం చేయాలన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలు నిలిపివేయాలని సిఎఎ, ఎన్ఆర్సి లను రాష్ట్రంలో అమలు చేయబోమని పార్టీలు ప్రకటించాలని, ఇసుక గనులు, ప్రభుత్వ భూముల కేటాయింపుల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ, సహకార రంగం పటిష్టతకై పార్టీలు మాట్లాడాలని విద్యుత్ చార్జీలను పెంచవద్దని, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, మహిళలు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలపై అత్యాచారాలు దాడులు అరికట్టాలని, మద్యపానంపై నియంత్రణ చేపట్టాలని ప్రజాస్వామిక హక్కులను పరిరక్షించాలని, టీటీడీలో రాజకీయ జోక్యాన్ని నివారించి భక్తులకు, కార్మికులకు, ప్రజలకు సేవలు అందించే పారదర్శక విధానాన్ని చేపట్టాలని తమ పార్టీ కోరుతున్నట్టు వారు మీడియా సమావేశంలో చెప్పారు. తిరుపతి నగరంలో వైసిపి, టిడిపి, జనసేన, బిజెపిలకు ఓటడిగే నైతిక హక్కు లేదని ప్రజలను అడుగడుగునా దోచేస్తున్న ఈపార్టీలు ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగిస్తున్నాయని ఆరోపించారు. మే 13న జరిగే పోలింగ్‌లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించడానికి తమ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని వారు తెలిపారు.

సోమల 89.9శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-సోమల: పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సోమల మండలం 89.9శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవోలు శ్రీరాములు, శివ రత్నమ్మ తెలిపారు. మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలో 276మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని 31మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని వారు తెలిపారు. మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని సాయి చరణ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 100శాతం ఫలితాలు వచ్చాయని పాఠశాలలో ఆర్.జాహ్నవి 566మార్కులు సాధించిందని ఎం.బాబి 546మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్, హెచ్ఎం షేక్.మహమ్మద్ అంజాద్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్గా సోమల ఉన్నత పాఠశాలకు చెందిన షెహనా అంజుం 576మార్కులు సాధించినట్లు సమాచారం.

బంగారుపాళ్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: పది ఫలితాల్లో 90.2శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 86.40శాతంతో బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి టి.మౌనిషా 579మార్కులతో మొదటి స్థానంలోను బోదబండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి టి.యామిని 574మార్కులతో రెండవ స్థానంలోను అదే పాఠశాలకు చెందిన ఎన్.జాహ్నవి 571మా ర్కులతో మూడవ స్థానంలో ఉన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళపల్లె తంబుగానిపల్లె, నల్లంగాడు ఉన్నత పాఠశాలలు 100శాతం సాధించి నవిప్రైవేట్ పాఠశాలలో ఉషోదయ ఉన్నత పాఠశాల ప్రాణవ్ 593మార్కులతో మొదటి స్థానములోను రెండవ స్థానములోను ఉషోదయ పాఠశాల నవదీపిక 584మార్కులతో రెండవ స్థానములోను సెయింట్ మేరీ పాఠశాల నుంచి ఆస్వాత్ 581మార్కులతో మూడవ స్థానములోను ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిందని మండల విద్యా శాఖాధికారులు తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

వాణిలో వికసించిన విద్యా కుసుమాలు

ప్రజాశక్తి-వికోట: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వీకోట వాణి విద్యాసంస్థలకు చెందిన జయశ్రీ 589మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. పాఠశాల కంస్పాండెంట్ బాలకృష్ణ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి వాణి సంస్థ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని వారిలో 25మందికి పైగా విద్యార్థులు 500మార్కులు సాధించడం గర్వకారణం అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీసీ వసతి గృహాల్లో 96శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-తొట్టంబేడు: శ్రీకాళహస్తి డివిజను పరిధిలోని వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో 10వ తరగతి విద్యార్థులు 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ శాఖ సహాయ సంక్షేమ అధికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. శ్రీకాళహస్తి డివిజను పరిధిలోని తొమ్మిది వసతి గృహాల నుంచి 139మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా.. అందులో 133మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇందులో 117 మంది ప్రథమ శ్రేణి, 13మంది ద్వితీయ శ్రేణి, ముగ్గురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఐదు వసతి గృహాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 24మంది వసతి గృహ విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని చంద్రశేఖర్ తెలిపారు. తొట్టంబేడు బీసీ బాలికల వసతి గృహానికి చెందిన నవ్య 574 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

ఎస్ఆర్ పురం మండల టాపర్‌గా స్వాతి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 49 కొత్త పల్లి మిట్ట జెడ్పీ ఉన్నత పాఠశాలలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టి ధనంజయ అలివేలు కుమార్తె స్వాతి 586మార్కులు మండల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ స్థానంలో పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింధు రాజపురం గ్రామానికి చెందిన పద్మనాభం పుష్ప దంపతుల కుమార్తె సింధుజ 580మార్కులు సాధించారు. ద్వితీయ స్థానంలో ఎస్ఆర్ పురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఎస్ఆర్ పురం గ్రామానికి చెందిన టీచర్ సాబినా కుమార్తె రెహనా తబసం 580మార్కులు సాధించారు. తృతీయ స్థానంలో పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ఆర్ పురం దళితవాడకు గ్రామానికి చెందిన గౌరయ్య జయంతి దంపతుల కుమార్తె ప్రవల్లిక 578మార్కులతో మండల టాపర్‌గా నిలిచారని మండల విద్యాధికారి అరుణాచలం రెడ్డి తెలిపారు. సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండలంలో ఆరు ప్రభుత్వ పాఠశాలలో నాలుగు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 294మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 291 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్ఆర్ పురం మండలంలో పదవ తరగతి పరీక్షలలో 99శాతం పాసైయ్యారు.

ఎంఎంబిజిలో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: మేక్‌మై బేబీ జీనియస్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ భాస్కర్‌రాజు తెలిపారు. న్యూ బాలాజీ కాలనీలో ఆయన వివరాలు వెల్లడిస్తూ.. విద్యార్థి సంగా రాజు మంజునాథ్ 575మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. ఇతనితో పాటు 11మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. వంద శాతం ఫలితాలతో తమవిద్యార్థులు ప్రభంజనం సృష్టించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

విజేత విజయదుందుభి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. టి.చిన్మయి జ్యోతి, పి.మౌనికలు 585మార్కులు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. పాఠశాల ప్రారంభంలోనే వంద శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 60శాతం పైగా విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం. పాఠశాలకు ఇలాంటి ఫలితాలను సాధించి పెట్టడంలో అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, స్కూల్ యాజమాన్యంకు డైరెక్టర్ కాయం సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపల్ రామ్ ఉమా సింగ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

జీడీ నెల్లూరులో విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: పది ఫలితాల్లో జీడీ నెల్లూరు మండలం నెల్లేపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సాధించారు. అత్యుత్తమంగా రాణించారని ఎంఈవోలు ఆంజినేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి తెలిపారు. అందులో మొదటి స్థానం శివ 583మార్కులు, యశ్వినా 579మార్కులు, భవ్యశ్రీ 578మార్కులు సాధించారని తెలిపారు. మండలంలో మొత్తం 508విద్యార్థులకు గాను 478విద్యార్థులు పాసయ్యారు. ఉత్తీర్ణత 94.1శాతం ఉత్తీర్ణులైయ్యారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో మొత్తము 84మందికి 83మంది పాసయ్యారు.

బాపూజీ విద్యాసంస్థల ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: పాపా నాయుడుపేట 2024 మార్చి నెలలో జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పాపానాయుడుపేట బాపూజీ విద్యా సదన్ విద్యార్థులు 71 మంది పరీక్షలు వ్రాయగా 71 మంది ఉత్తీర్ణులై 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలను మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపారు. 583 మార్కులతో ప్రథమ స్థానాన్ని, 582 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, 580 మార్కులతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 500కు పైగా 48 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయుని బృందాన్ని, డైరెక్టర్ వేమూరి అనిల్ కుమార్ మరియు పాఠశాల కరస్పాండెంట్ వేమూరి బాలాజీ నాయుడులను అభినందించారు.

పది ఫలితాల్లో శ్రీ చైతన్య విజయదుందుభి

ప్రజాశక్తి - కోట: మండలంలోని శ్రీ చైతన్య స్కూల్ నుంచి 600కి ద్వారకేష్ 593, షేక్ లుబ్నాభాను -592, విష్ణువర్ధన్ -589 మార్కుల సాధించారు. వీరిని ఏ.జి.యమ్.నర్రా. శ్రీకాంత్ అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ మాట్లాడుతూ 100శాతం ఉత్తీర్ణతతో పాటు మొత్తం 48విద్యార్థులకు గాను 40మంది విద్యార్థులు 500కి పైగా సాధించడంతో పాటు అద్భుతమైనటువంటి స్టూడెంట్ యావరేజ్ 530మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, డీన్ శివయ్య విద్యార్థిని అభినందించారు.

ఏపీఆర్ఎస్ విజయదుందుభి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: పది ఫలితాల్లో బైరెడ్డిపల్లి ఏపీఆర్ఎస్ కమనపల్లి మండలంలోని సి.తన్మయి 592మార్కులు, బి.దివ్య 588మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే మండలంలోని కడపనత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కే.మంజుల 588మార్కులు, మండలంలోని కమ్మనపల్లి మోడల్ స్కూల్లో కే.మంజుల 588, ధరణి 577, మండలంలోని కస్తూర్బా పాఠశాలలో ఏ.మాధవి 552మార్కులు, టి.అంకిత 534మార్కులు సాధించినట్లు పాఠశాల ఎస్ఓ తెలిపారు.



రామకుప్పంలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రామకుప్పం: పది పరీక్ష ఫలితాల్లో రామకుప్పం మండలంలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఎంఈవో మహబూబ్ బాషా తెలిపారు. సోమవారం వెలువడిన పరీక్ష ఫలితాల్లో మండలంలోని విజలాపురం, కొంగనపల్లి, బల్ల, రామకుప్పం జడ్పీ హైస్కూలలో 550మార్కులు పైగా సాధించారన్నారు. మండలానికి ర్యాంకు సాధించిన అఫ్రిన్, స్వాతి, అనసూయలను ఉపాధ్యాయులు అభినందించారు.

గురుకుల విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-సదుం: మండల పరిధిలోని మహాత్మా జ్యోతీ బాపూలే గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించారు. 77మందికి గాను 76మంది ప్రథమ శ్రేణిలోను, ఒక్క విద్యార్థి మాత్రమే రెండవ తరగతిలో పాసైయ్యారు. ఎ.మణి అనే విద్యార్థి 589మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటాడు. 5మంది విద్యార్థులు ఒక్కొక్కరు 570కి పైగా మార్కులు సాధించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసులు రెడ్డి అభినందించారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలలో 92 శాతం ఉత్తీర్ణత

సదుం హెడక్వార్టర్స్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం జయకుమార్ రెడ్డి తెలిపారు. 127మంది విద్యార్థులకు గాను 117మంది విద్యార్థులు పాసైయ్యారు. ప్రథమ శ్రేణిలో పాస్ అయిన వారు 91మంది ఉన్నారు. బి.క్రిష్ణ తేజ 572మార్కులు, ఎస్.చందన 561మార్కులు, పి.భావన 560మార్కులు సాధించి పాఠశాలకు మంచి ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం జయకుమార్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

కార్వేటినగరంలో 79శాతం ఉత్తీర్ణత

- మండల టాపర్‌గా యశ్వంత్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితల్లో 79శాతం పాసైనట్లు మండల విద్యాశాఖ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ మండల టాపర్‌గా కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.యశ్వంత్ 588మార్కులు సాధించడం జరిగిందని, మండలంలో ద్వితీయ స్థానంలో పి.వాసవి 580మార్కులు సాధించిందన్నారు. మండల తృతీయ స్థానంలో నమినా సిఎస్ ఐఉన్నత పాఠశాల విద్యార్థి 573మార్కులు సాధించడం జరిగిందని పేర్కొన్నారు. నాలుగవ టాపర్గా స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థి హరీష్ 557మార్కుల సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల హెచ్ఎంలను అభినందించారు. 79 శాతం మంది విద్యార్థులు మండలంలో ఉత్తీర్ణత సాధించారు.

తిరుపతి రూరల్‌లో 76.80 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రామచంద్రపురం(తిరుపతి రూరల్): మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు విద్యార్థులు 76.80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. సోమవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 750 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 566 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎం వరుణ్ కుమార్ 582, బి రాజేష్ 578, ఎస్ పవన్ కుమార్ 575 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ,తృతీయ స్థానం సాధించినట్లు వివరించారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

తవణంపల్లిలో తేటతెల్లమైన విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తవణంపల్లి: మండలంలో పది ఫలితాల్లో 98శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆరు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 238మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 234మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 98ఉత్తీర్ణత సాధించారు. ఇందులో రికార్డు స్థాయిలో అరగొండ జిల్లా పరిషత్‌లో బాలికల ఉన్నత పాఠశాల చెందిన 50మంది విద్యార్థులకు పరీక్షలు హాజరుకాగా 50మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై రికార్డు సృష్టించారు.